నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం | ఫిబ్రవరి 20, 2024 | www.navatelangana.com

ఎరుపెక్కిన ఏనుమాముల మార్కెట్

- దేశీ రకం మిర్చి ధర క్వింటా రూ.38,500లు
- సుమారు లక్ష బస్తాల వరకు రాక



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ మిర్చి యార్డులో ఎర్ర బంగారం పోటెత్తింది. సోమవారం మిర్చి యార్డుకు 71వేల బస్తాలు అమ్మకానికి వచ్చాయని మార్కెట్ అధికారులు చెబుతున్నప్పటికీ సుమారు లక్ష వరకు మిర్చి బస్తాలు వచ్చినట్లు తెలిసింది. ఈ సీజన్ ప్రారంభం నుండి ఇంత పెద్ద మొత్తంలో మిర్చి అమ్మకానికి రావడం ఇదే తొలిసారి. గత శుక్ర, శని, ఆదివారాలలో సెలవు రావడం మళ్లీ రేపటి నుండి మేడారం సందర్భంగా వరుసగా ఐదు రోజులపాటు మార్కెట్ యార్డు బంద్ ఉండటం వల్ల రైతులు పెద్ద సంఖ్యలో తమ మిర్చి పంటను అమ్మడానికి మార్కెట్ కు తరలించారు. దేశీ రకం మిర్చికి గరిష్టంగా క్వింటా రూ.38,500 ధర పలకగా, తేజ రకం మిర్చికి రూ.20,100లు, వండర్ హాట్ రకం రూ.21,500లు, యూఎస్ 341 రకం మిర్చికి రూ.20,500లు, దీపిక రకం రూ.20వేలు ధర పలికింది.

మేడారంలో భక్తులు సరే.. రైతుల మాటేంటి..



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మేడారం జాతరలో భక్తులకోసం లక్నవరం చెరువు నీటిని వదిలి జంపన్నవాగులో నీరు నిల్వ చేయడానికి తాత్కాలికంగా నిర్మించిన చెక్‌డ్యామ్‌లను జాతర అనంతరం తొలగించకపోవడంతో ప్రతి వర్షాకాలంలో జంపన్నవాగు పరివాహక ప్రాంతాల్లోవున్న పంట భూములు వరదలతో ముంపుకు గురవుతున్నాయి. దీంతో రైతులు ప్రతియేటా తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ విషయంలో ప్రతి జాతరలో రైతులు అధికారులు మొరపెడుతున్నా అధికారులు మాత్రం జాతర అనంతరం ఆచెక్‌డ్యామ్‌లను తొలగించకుండా మరిచిపోతున్నారు. ఇది రైతులకు శాపంగా మారింది. గతంలో జంపన్న వాగులో నీరు నిల్వ చేసి పంటలకు సాగునీరందించడానికి నాలుగైదు ప్రాంతాల్లో ఒక్కోక్కటి సుమారు రూ.2 కోట్లతో చెక్‌డ్యామ్‌లను నిర్మించడంతో వర్షాకాలంలో భారీ వరదలకు సమీపంలోని పంటలు మునిగిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. భక్తులకు సౌకర్యం పేరిట జంపన్నవాగులో నీరు నిల్వ చేయడానికి నిర్మించిన తాత్కాలిక చెక్‌డ్యామ్‌లు తాడ్వాయి మండలంలోని పలు గ్రామాల రైతులకు శాపంగా మారింది. ప్రతి రెండేళ్లకోమారు వచ్చే మేడారం జాతరకు పెద్దఎత్తున లక్షలాది మంది ప్రజలు తరలివచ్చి వనదేవతలకు మొక్కులు తీర్చుకుంటున్న విషయం తెలిసిందే. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో జరిగే ఈ జాతర సందర్భంగా నాలుగైదు రోజుల ముందే లక్నవరం చెరువు నీటిని జంపన్నవాగుకు విడుదల చేస్తారు. జాతరకు నెల, రెండు నెలల ముందే వాగులో డిఫిల్టరేషన్ పాయింట్స్‌ను ఏర్పాటు చేయడంతోపాటు తాత్కాలిక చెక్‌డ్యామ్‌లు (ఇసుక బస్తాలు, ఇసుక) నిర్మిస్తారు.

దీంతో లక్నవరం నుండి విడుదలైన నీరు ఈ వాగులో పలు ప్రాంతాల్లో నిల్వవుంటుంది. జాతరకు వచ్చే ప్రజలు ఇక్కడ స్నానాలు చేయడానికి అధికారులు ఈ సౌకర్యాలు కల్పిస్తున్నారు. జాతర ముగిశాక మాత్రం ఈ తాత్కాలిక చెక్‌డ్యామ్‌లను తొలగించడం లేదు. దీంతో వర్షాకాలంలో భారీ వర్షాలకు వరదలు వచ్చి నీరు వాగులో నేరుగా కిందకు వెళ్లకుండా పరిసర గ్రామాల్లోని పంటలను ముంచుతున్నాయి. దీంతో ప్రతియేటా మేడారం పరిసర గ్రామాల్లోని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

మొరపెట్టినా ఆలకించరేం..

ప్రతి జాతర సందర్భంగా మేడారంలో జరిగే ముందస్తు సమావేశాల్లో ఈ ప్రాంత రైతులు జిల్లా కలెక్టర్, నీటిపారుదల శాఖాధికారులు చెబుతున్నా, వింటున్నారే తప్పా జాతర అనంతరం తాత్కాలికంగా నిర్మించిన చెక్‌డ్యామ్‌లను మాత్రం తొలగించడం లేదు. దీంతో రైతులు ప్రతియేటా నష్టపోతు న్నారు. మేడారం, రెడ్డిగూడెం, ఊరట్టం తదితర గ్రామాల రైతులు జంపన్నవాగు పరివాహక ప్రాంతంలో వున్న పంటలను వాగు ఉధృతితో తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ విషయం ఎన్నిమార్లు రెవెన్యూ, నీటిపారుదల శాఖాధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో శాశ్వత ప్రాతిపదికన నిర్మించిన చెక్‌డ్యామ్‌లను భారీ వరదల నేపథ్యంలో పంట మునకతో తొలగించిన విషయం విదితమే. ఒక్కొక్కటి సుమారు రూ.2 కోట్లతో నాలుగైదు ప్రాంతాల్లో నిర్మించిన చెక్‌డ్యామ్‌లను తొలగించారు. ఈ విషయం జిల్లా అధికార యంత్రాంగానికి తెలిసినా, తాత్కాలికంగా నిర్మించిన చెక్‌డ్యామ్‌లను తొలగించకుండా విస్మరిస్తున్నారు. దీని పర్యవసానంగా రైతులు భారీగా పంటను కోల్పోతున్నారు.

ఈసారైనా జాతర ముగియగానే తాత్కాలికంగా జంపన్నవాగులో నిర్మించిన ఇసుకబస్తాల చెక్‌డ్యామ్ నిర్మాణాలను తొలగించాలని రైతులు కోరుతున్నారు.

కేసీఆర్ తప్పులను సమర్థించుకోడం సరికాదు

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు



నవతెలంగాణ-పర్వతగిరి

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో మాజీ సీఎం కేసీఆర్ చేసిన తప్పులను సమర్థించుకోవడం సరికాదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. పర్వతగిరి పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి అసెంబ్లీలో మాట్లాడితే జవాబు చెప్పే వారు లేకపోవడం విచారకరమన్నారు. సీఎం కేసీఆర్ 80వేల పుస్తకాలు చదివి కట్టిన ప్రాజెక్టు కూలిపోతుంది. అసెంబ్లీకి రాకుండా ఇంట్లో కూర్చోవడం ఎంతవరకు కరెక్టు అన్నారు. రైతుల శ్రేయస్సు కోసంవేల కోట్ల రూపాయలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు వందేళ్ల పాటు ఉండాల్సి ఉండగా కొద్దిరోజులకే కూలిపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణనతో తెలంగాణ లోని బీసీ కులాల వారు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, ఎంపీటీసీ మహేంద్ర, నాయకులు రాంచంద్రు, భాస్కర్, రాఘవులు, లచ్చుమ, భూషయ్యలు పాల్గొన్నారు.

గాయకుడికి సన్మానం



నవతెలంగాణ-సంగెం

మండలంలోని కాట్రపల్లి కి చెందిన అప్పులభక్తుల హరీష్ కనబరిచిన ప్రతిభకు గాను ఐడల్ గంధర్వ గాన కళాపోటీల్లో సన్మానం పొందారు. ఆదివారం హన్మకొండలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన పోటీల్లో హరీష్ వేణు గానంలో కనబరిచిన ప్రతిభను మెచ్చి స్వర సామ్రాట్ డాక్టర్ టి.శరత్ చంద్రచే సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ మ్యూజికల్ క్లబ్ అధ్యక్షులు తిరుపతయ్య, బూర విద్యాసాగర్, గట్టు మహేష్, సిరాజుద్దిన్, వేదాంత జగన్నాథ చార్య ,రంగు రఘుపతి, పలువురు సంగీత విద్వాంసులు, సంగీత ప్రియులు పాల్గొన్నారు.

సిరిసిల్లను కలిసిన పరంజ్యోతి



నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా ఇటీవల నియమితు లైన సిరిసిల్ల రాజయ్యను సోమవారం దేశాయిపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ జన్ను పరంజ్యోతి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాదులోని ఫైనాన్స్ కమిషన్ కార్యాలయంలో సిరిసిల్ల రాజయ్యను కలిసిన పరంజ్యోతి ఆయనకు పూల బొకే అందించి, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జన్ను భరత్ పాల్గొన్నారు.

అడ్డుగా ఉన్న పిచ్చిచెట్లు తొలగింపు



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని ఎల్లయ్యగూడెంలో లోడీ స్వచ్ఛంద సంస్థ కో-ఆర్డినేటర్లు నాగేష్, మల్లారెడ్డి, ఫీల్డ్ కో-ఆర్డినేటర్లు రమేష్, శ్రీను ఆధ్వర్యంలో సోమవారం బురకరాయినికుంట చెరు వు కట్టపై రెండు వైపులా పిచ్చిచెట్లు సర్కారు తుమ్మలను జెసిబీసాయంతో తుమ్మలు తొలగించారు. అనంతరం మాజీ సర్పంచ్ మంద జయజనార్ధన్ మాట్లాడుతూ నెంబర్ త్రీ కాలనీ దగ్గ ర నుండి కందిక మత్తయి చెలకవద్ద నుండి పెద్దచెరువులోకి ఫీడర్ ఛానల్ ద్వారా చెరువులోకి నీళ్లు తెప్పించుటకు సహకరించిన లోడీ స్వచ్ఛంద సంస్థ కి గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంది కొండ విజయ్, మంచోజు వెంకటేశ్వర్లు, పానుగంటి ప్రభాకర్, మంద సదా నందం, మంద అయిలయ్య మంద జంపయ్య, అల్వాల లక్ష్మీనరసు, అని పొనకంటి వంశీ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని ఎలుకుర్తి హవేలీ గ్రామంలో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మో త్సవాలను పురస్క రించుకొని కంపత్రాన్ని ఆవిష్కరించిన ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల పురుషోత్తమ చారి.అనంతరం అర్చకులు మాట్లా డుతూ 22నుంచి25వ తేదీ వరకు ఎంతో అంగరంగ వైభవంగా ఈ బ్రహ్మోత్సవాలు జరుగుతాయని అన్నారు. 22,23 అధ్యాయనోత్సవాలు జరుగుతాయని,24 స్వామివారి కళ్యాణం, 25 నరసింహస్వామి వారి శోభాయాత్ర గుట్ట చుట్టు నిర్వహించబడునని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు రాజేశ్వరరావు, కమలాకర్, సదానందం అశోక్ రెడ్డి,అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని ఆరెపల్లె గ్రామానికి చెందిన తిప్పారపు శ్రీకాంత్ కాలు నొప్పితో బాధపడుతూ ఉండగా ఆ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయ కులు అల్లం బాల కిషోర్‌రెడ్డి కాంగ్రెస్ మండల నాయకులు అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన తుమ్మ నపల్లి వనితా కృష్ణారావు కుమార్తె వివాహానికి హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ భీమగాని సౌజన్య, మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్, కొమ్ము శ్రీకాంత్, మాదాసి రాంబాబు, మహేందర్ వెంకటేష్, తిప్పారపు శ్రీనివాస్, బాబురావు, రాజిరెడ్డి శివాజీ, రాజేందర్ పలువురు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం షటిలర్లకు దక్కిన పతకాలు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగర పాలక సంస్థ ఆవరణంలో ఉన్న ఇండోర్ స్టేడియం షటిలర్స్ మెడల్స్ లను అందుకున్నారని ఇండోర్ స్టేడియం కోచ్ శ్రీధర్ తెలిపారు. హైదరాబాద్‌లో ఫిబ్రవరి 16 నుండి 18 వరకు నిర్వహించిన ఏ జోన్ స్పోర్ట్స్ ఓపెన్ బాడ్మింటన్ టోర్నమెంట్ లో వరంగల్ మహానగర పాలక సంస్థ ఇండోర్ స్టేడియం ప్లేయర్స్ సామల శ్రీచేతన్‌శౌర్య అండర్ 13 బోయ్స్ సింగిల్స్‌లో రన్నర్ అప్ (సిల్వర్ మెడల్) సాధించారు. అదే విధంగా భూక్య మనస్విని అండర్13 గర్ల్స్ సింగి ల్స్, డబుల్స్ లో మూడవ ప్లేస్ (బ్రాంజ్ మెడల్) సాధించారు.

విజేతలను జీడబ్ల్యుఎంసీ స్పోర్ట్స్ డైరెక్టర్ శంకర్ లింగం, కోచ్ మాడిశెట్టి శ్రీధర్ అభి నందించి శుభాకాంక్షలు తెలిపారు.

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలి

- వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలీసు కమిషనరేట్‌కు కీర్తి ప్రతిష్టతు తీసుకువచ్చే విధంగా పనిచేయాలని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ కోరారు. సోమవారం స్టయిఫండరీ పోలీసు కానిస్టేబుళ్లుగా ఎంపికై 9 నెలలపాటు శిక్షణకు వెళ్తున్న అభ్యర్థులతో పోలీసు కమిషనర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన పోలీసు కానిస్టేబుళ్ల నియామకాల్లో మొత్తం 658 అభ్యర్థులు ట్రైనీ కానిస్టేబుళుగా ఎంపిక కాగా, ఇందులో 472 మంది పురుషుల్లో 291 మంది సివిల్ ట్రైనీ కానిస్టేబుళ్లు, 181 మంది ఆర్మ్‌డ్ రిజర్వ్ ట్రైనీ కానిస్టేబుళ్లు వున్నా రన్నారు. 196 మంది మహిళా ట్రైనీ కానిస్టేబుళ్లలో 141 మంది మహిళలు సివిల్ ట్రైనీ కానిస్టేబుళ్లు కాగా, మరో 45మంది ఆర్మ్‌డ్ కానిస్టేబుళ్లు వున్నారన్నారు. వీరందరికీ తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమితోపాటు పిటిసి అంబర్‌పేట, మేడ్చల్ పిటిసి, యూసుఫ్‌గూడ బెటాలియన్‌లలో 9 నెలల శిక్షణ అంద చేయడం జరుగుతుందన్నారు. నేటి పరిస్థితులకు అనుగుణంగా ప్రజలకు సేవలం దించేరీతిలో ట్రైనీ కానిస్టేబుళ్లకు శిక్షణ సమయంలో మానసికంగా, శారీరకంగా అలాగే వివిధ అంశాలపై అవగాహన కల్పించే తరహాలో శిక్షణ ఇవ్వడం జరు గుతుందన్నారు. శిక్షణకు తరలివెళ్తున్న ట్రైనీ కానిస్టేబుళ్లకు కిట్ ఆర్టికిల్స్‌ను పో లీసు కమిషనర్ అందించారు.

ఈ సమావేశంలో అదనపు డిసిపి రాగ్యానాయక్, ఎసిపి అనంతయ్య ఆర్ఐలు స్పర్జన్, శ్రీధర్‌తోపాటు ఇతర అధికారులు పాల్గొ న్నారు.

మేడారంలో పారిశుద్ధ్య నిర్వహణకు తరలిన బల్దియా సిబ్బంది

- జెండాఊపి బస్సులను ప్రారంభించిన మేయర్



నవతెలంగాణ-వరంగల్

మేడారం మహా జాతర సందర్భం గా పారిశుద్ధ్య సేవల నిర్వహణ కు బల్దియా కు చెందిన పారిశు ధ్య సిబ్బంది సోమవారం బస్సుల్లో తరలివెళ్లారు. ఈ సందర్భం గా సిబ్బంది కోసం ప్రత్యేకం గా ఏర్పా టు చేసిన బస్సులను నగర మేయర్ గుండు సుధారాణి సోమవారం ప్రధాన కార్యాలయ ఆవ రణలో జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ మేడారం మహా జాతర సందర్భంగా జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం పారిశుద్ధ్య సేవలు అందించడానికి బల్దియా నుండి సిబ్బందిని పంపించడం ఆనవాయితీ గా వస్తుం దని, ప్రజారోగ్య విభాగం నుంచి 550 మంది పారి శుద్ధ్య కార్మికులు, 30 మంది జవాన్లు, ఆరుగురు శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఇద్దరు శానిటరీ సూపర్వైజర్లు, చెత్త సేకరణ కోసం 30 స్వచ్ఛ ఆటోలు, మూడు ట్రాక్టర్లు, ఒక టిప్పర్, ఒక డోజర్, అర్బన్ మలేరియా నుంచి ఒక హెల్త్ ఇన్‌స్పెక్టర్, ఐదుగురు గురు హెల్త్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ విభాగం నుండి ఈఈ, డీఈలు, ఏఈలు వెళ్లారు. పారిశుద్ధ్య సేవలు, తాగునీటి సరఫరా పర్యవేక్షణ కోసం వింగ్ అధికారులు ఐదు రోజుల పాటు అక్కడే అందుబాటులో ఉంటారని, బల్దియా నుంచి వెళ్లే ఉద్యోగులు, సిబ్బంది కోసం మేడారంలో ప్రత్యేకంగా వసతి, భోజనం అందించేందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సానిటరీ సూపర్వైజర్లు సాంబయ్య, నరేందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మేడారం జాతరకి సెలవు ఇవ్వాలి యూటీఎఫ్



నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతర సందర్భంగా హనుమకొండ జిల్లాలో విద్యాసంస్థలకు ఫిబ్రవరి 23,24 తేదీల్లో రెండు రోజులు సెలవులు ప్రకటించాలని కోరుతూ హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు టీఎస్‌యూటీఎఫ్ జిల్లాశాఖఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతరగా పేరొందిన మేడారం జాతరను సందర్శించుటకు వీలుగా అలాగే హనుమకొండ జిల్లా పరిధిలో జరిగే ఆగ్రంపాడు జాతర, అమ్మవారిపేట జాతర తదితర జాతర్లను పురస్కరించుకొని రెండు రోజులు సెలవులు ప్రకటించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను వినతి పత్రంలో కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే సోమశేఖర్, హనుమకొండ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఎం సదాశివరెడ్డి, పెండెం రాజు జిల్లా కోశాధికారి డి.కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఏనుమాముల మార్కెట్‌కు ఐదు రోజులు సెలవు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు రేపటి నుండి వరుసగా ఐదు రోజుల పాటు సెలవుఉంటుందని మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి సంగయ్య సో మవారం తెలిపారు. వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ, గుమస్తా కార్మికు ల విజ్ఞప్తి మేరకు మేడారం జాతర సందర్భంగా ఈనెల 21 నుండి 23 వరకు సెలవులు, 24న శనివారం వారాంతపు యార్డుబంద్, ఆదివారం వారాంతపు సె లవు ఉంటుందని మొత్తం ఐదు రోజులపాటు మార్కెట్ యార్డు బంద్ ఉంటుం దని తెలిపారు. ఈనెల 26 (సోమవారం) నుండి మార్కెట్ యార్డులో క్రయవిక్రయాలు తిరిగి పున ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. బంద్ రోజుల్లో రైతుసోదరులు తమపంట ఉత్పత్తులను మార్కెటుకు తరలించి ఇబ్బందులు పడవద్దు అని ఆయన విజ్ఞప్తి చేశారు.

కృషి, పట్టుదలతో ఏదైనా సాధ్యమే : ఎంపీపీ



నవతెలంగాణ-సంగెం

కృషి, పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చని ఎంపీపీ కందగట్ల కళావతి అన్నారు. మండల కేంద్రానికి చెందిన రావుల లహరి ఇటీవల సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైంది. ఈ సందర్భంగా ఆమెను ఎంపిపి కళావతి సోమవారం పూలబోకే ఇచ్చి శాలువాతో సన్మానం చేసారు. ఆమె మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని, అందుకు నిలువెత్తు నిదర్శనం రావుల లహరి అన్నారు. సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి నేటి యువతి, యువకులకు ఆదర్శంగా నిలిచిందన్నారు. తల్లిదండ్రులకు, గురువులకు, గ్రామానికి, మండలానికి పేరు నిలిపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కండగట్ల నరహరి, ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, బొజ్జ సురేశ్, పులి రాజశేఖర్, మేడి విజయ, ఆగపాటి సుమతి, మాంకాల ప్రభాకర్, తండా రాజమణి తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల రాజయ్యకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమి షన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి న వరంగల్ మాజీ ఎం పి సిరి సిల్ల రాజయ్యను మండలంలోని జమాల్ పురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక జమాల్‌పురం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎంపీడీవో



నవతెలంగాణ-పర్వతగిరి

పర్వత గిరి నూతన ఎంపీడీవోగా భాధ్యతలు చేపట్టిన మాలోతు శంకర్ సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు తో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసుకుని అనంతరం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్, ఎంపిటిసి లు బొట్ల మహేంద్ర, అత్తి రేవతి, సరోజన, సీనియర్ నాయకులు కుందూరు వెంకటరెడ్డి మరియు రాష్ట్ర నాయకులు మోహన్ నాయక్, బూత్ కన్వీనర్ ఇనగంటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ జ్ఞాన సరస్వతి విగ్రహావిష్కరణ



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1987-88 10వ తరగతి విద్యార్థులు అందరూ కలిసి తాము చదువుకున్న పాఠశాల లో సోమవారం జ్ఞాన సరస్వతి విగ్రహం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల హెచ్ఎం రమేష్ అధ్యక్షతన పూర్వ విద్యార్థులు విగ్రహావిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని అరికడదాం.. పర్యావరణన్ని కాపాడుకుందాం : పెరుకారి శ్రీధర్‌రావు



నవతెలంగాణ-సుబేదారి

రోజురోజుకు పెరుగుతున్న ప్లాస్టిక్ వాడకం వలన పర్యావరణ నికి ముప్పు వాటిళ్ళుతుంది. దేశంలోనే అతిపెద్ద జాతర గా పేరుపొందిన మేడారం జాతర లో సహజ సిద్ధమైన అటవీ ప్రాంతం లో వెలసిన వనదేవతల దర్శనానికి వెళుతున్న భక్తులు ఆ సహజత్వాన్ని పాడుచేసే విధంగా ఉండే ప్లాస్టిక్ విస్తారాకులు, ప్లాస్టక్ గ్లాసులు, ప్లాస్టిక్ కవర్లు మొదలగునవి వాడకూడదని ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెరుకారి శ్రీధర్ రావు మేడారం వెళుతున్న భక్తులకు విజ్ఞప్తి చేశారు. ప్లేసిక్ విస్తరకులలో వేడి పదార్థాలను పెట్టుకుని తినడం వలన క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని శ్రీధర్ రావు పెరకున్నారు.

ప్లాస్టిక్ నిర్ములన కై ప్రజలలో అవగాన కలిపిస్తూ హన్మకొండ నుండి మేడారం వరకు పాదయాత్ర చేస్తున్న కొలిపాక రమేష్ ను అభినందించారు.

జాతర ఏర్పాట్లను పరిశీలించిన కడియం



నవతెలంగాణ-ధర్మసాగర్

మండలంలోని నారాయణగిరిలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను సోమవారం స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించి అమ్మ వార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జాతరకు అవసరమయ్యే మౌ లిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. వచ్చేరెండేళ్లలో ఊరినుండి గుడి వరకు, సీసీ రోడ్లు,లైటింగ్ ను, అమ్మవారి గద్దెల దగ్గర గచ్చు, టాయిలెట్స్, నీటి వసతుల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపీడీవో, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాదిగలకు ఎంపీ స్థానాలు కేటాయించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ పార్లమెంటు సీటు మాదిగ వ్యక్తులకు ఇవ్వాలి అని మాదిగ విద్యావంతుల వేదికకాకతీయ యూనివర్సిటీ కన్వీనర్‌లు డాక్టర్ గజ్జల మల్లేష్, డాక్టర్ మల్లేష్, డాక్టర్ ప్రేమ్ సుందర్ జాక్ చైర్మన్ డాక్టర్ మంద వీరస్వామిలు అన్నారు. సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అంబేద్కర్ కలలు కన్న రాజాధికారం నిర్మించబడాలంటే అంబేద్కర్ ఆలోచన పట్ల సేవా దక్పథం ఉన్న వారిని, అత్యంత విద్యావంతులైన వారికి టికెట్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రేమ్ కుమార్, మంద నరేష్, మనోహర్, డాక్టరు వడ్డేపల్లి మధు, డాక్టర్ దామెర, బిక్షపతి, ఒంటేరు రవీందర్, ఆకునూరు సుదయ, విద్యార్థులు శ్రీనాథ్ అనిల్ , సూర్య కుమార్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు

నవతెలంగాణ-శాయంపేట



రోడ్డు ప్రమాదాల నివారణ కు, వాహనాల వేగ నియంత్ర ణకు స్పీడ్ బ్రేకర్లు వేయించినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అతి పెద్ద గిరిజన మేడారం జాతరకు వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వాహనాలలో తరలి వెళ్తున్నందున రోడ్డు ప్రమాదాల నివారణకు గ్రామాల నుండి నేషనల్ రోడ్డుకు వచ్చే మూలమూలపల వద్ద, వాహనాల వేగాన్ని అదుపు చేయడానికి ఎస్సై దేవేందర్ సోమవారం స్పీడ్ బ్రేకర్లు వేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహన చోదకులు వాహనాలను నిదానంగా నడిపి తిరిగి క్షేమంగా గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు. అతివేగం ప్రమాదకరమని హెచ్చరించారు.

దివ్యాంగుల పట్ల ఆదరణ చూపాలి

నవతెలంగాణ-శాయంపేట



దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరు ఆదరణ చూపాలని, వారికి చేతనైన సహాయం అందించాలని మాజీ సర్పంచ్ కందకట్ల రవి అన్నారు. సోమవారం హనుమకొండ పట్టణంలోని అతిథి దివ్యాంగుల ఆశ్రమంలో దివ్యాంగులతో కలిసి వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దివ్యాంగుల పట్ల ప్రేమ కురిపించాలని సూచించారు.

నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-దామెర



సోమవారం దామెర మండల కేంద్రంలోని నర్సరీని నూతన ఎంపీడీవో గుమ్మడి కల్పన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సరీ లో అన్ని రకాల మొక్కలను పెంచాలని అన్నారు. వేసవి ఎండలు ఎక్కువ అవుతున్న కారణంగా షెడ్డు నెట్ వేయాలని సూచించారు. ప్రైమరీ బెడ్స్ తయారుచేసి విత్తనాలు వేయాలని సూచించారు. మొక్కలు రాణి బ్యాగులో గులాబీ, గన్నేరు, మాందార, సీత జడ, కరివేపాకు, చింత మొదలగు కటింగ్ మొక్కలను వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కేవీ రంగాచారి, ఏపీవో శారద, పంచాయతీ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు యువత పాటుపడాలి : గందె రమేష్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలోని గణిత శాస్త్ర విభాగంలోని సెమినార్ హాల్లో ఎయిడ్స్ పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఎల్‌పి.రాజ్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ యూత్ కో-ఆర్డినేటర్ గందే రమేష్ మాట్లాడుతూ 15 నుండి 29 ఏళ్ల మధ్య వయసు వారే ఎక్కువగా ఈ వ్యాధికి గురవుతున్నారని, ఎయిడ్స్ వ్యాధి పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్వేష్ చింతల, జాతీయ యువజన అవార్డు గ్రహీత ఆకులపల్లి మధు, రిసోర్స్ పర్సన్స్ ఆడెపు రామకష్ణ, కౌన్సిలర్స్ రవీందర్, సంపత్, గాలి బిక్షపతి, విజయ్, వెల్దండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే నాయిని భూమిపూజ







నవతెలంగాణ-హనుమకొండ

హనుమకొండ హంటర్ రోడ్డు ప్రాంతంలోని 49, 50 డివిజన్ విద్యుత్ నగర్ కాలనీలో కొత్తగా నిర్మించ తలపెట్టిన శ్రీ వెంకటేశ్వర ఆలయ నిర్మాణ కార్య క్రమానికి హనుమకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సోమవారం భూమిపూజ నిర్వహించారు. విద్యుత్ నగర్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ నగర్ అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన వెంకటేశ్వర ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, అంతేకాకుండా టీటీడీ ఆర్థిక సహాయానికి కూడా తన వంతు ప్రయత్నం చేస్తానని ఆలయ నిర్మాణ పనులు త్వరలో పనులు ప్రారంభించాలన్నారు. నిర్మాణానికి సంబంధించిన అన్ని వివరాలను తనకు అందజేయాలని, ప్రభుత్వంతరపున కూడా కొంత ఆర్థిక సాయం అందజేయుటకు ప్రయత్నం చేస్తానని రాజేందర్‌రెడ్డి సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కిషన్, మానస, విద్యుత్ నగర్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రాంరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, శాస్త్రవేత్త డాక్టర్. ఉమారెడ్డి, నవీన్ రెడ్డి, శివకుమార్, సంఘం పి ఆర్ ఓ డాక్టర్ ఆదిరెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు.

బుద్ధభవన్ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

హనుమకొండచౌరస్తా : హన్మకొండ్ కుమార్‌పల్లిలోని 8వ డివిజన్ లో బుద్ధ భవన్ పునర్నిర్మాణానికి పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరగని అభివద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ పోతుల శ్రీమాన్, స్థానిక కార్పొరేటర్ బైరి లక్ష్మి, వేముల శ్రీనివాస్, స్వామి చరణ్, తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, నలుబోల సతీష్, బీఆర్.లెనిన్, గోకారపు శ్యాం, బాబా ఖాదర్ అలీ, దండ్రే రమేష్, గాండ్ల స్రవంతిలు పాల్గొన్నారు.

హోటల్ అమోఘంను ప్రారంభించిన ఎమ్మెల్యే

హనుమకొండ రెడ్డి కాలనీలో నూతనంగా నిర్మించిన అమోఘం హోటల్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వాకులు రాగి అరవింద్ మాట్లా డుతూ నగరంతో పాటు పోటీ పడుతూ అత్యద్భుతంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతమైరా రెడ్డి కాలనీ ప్రాంతంలో ఇక్కడి ప్రజలకు నగరంలో ఉన్న సౌకర్యాలను అందించడంతోపాటు కస్టమర్లకు మెరుగైన సేవలు మంచి మంచి వెరైటీ ఆహారాలు అందించాలనే లక్ష్యంతో నూతనంగా హోటల్ అమోఘం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, వేముల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, వీరగోని రవీందర్, పల్లె రాహుల్‌రెడ్డి పాల్గొన్నారు.

మేడారం జాతర బస్సుల ప్రారంభం



నవతెలంగాణ-పరకాల

ఈనెల 21 నుండి 24 వరకు జరిగే తెలంగాణ కుంభమేళ గిరిజన సమ్మక్క సారలమ్మ జాతరకు సోమవారం పట్టణంలోని స్థానిక పశువుల సొంత మైదానంలో పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచంద్ర ఆధ్వర్యంలో మేడారం జాతర కొరకు బస్సులను ఏర్పాటు చేయగా ఏసిపి కిషోర్ కుమార్ పాల్గొని మేడారం జాతర బస్సులను ప్రారంభించారు .ఈ సందర్భంగా ఏసిపి కిషోర్ కుమార్, ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచంద్ర లు మాట్లాడుతూ పరకాల ఆర్టీసీ డిపో పరిధిలో పరకాల, చిట్యాల, ములుగు ఘనపూర్ పరిధిలోజాతర బస్టాండ్ ప్రాంగణాలను ఏర్పాటు చేసి 250 పైగా బస్సులను ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. గత మేడారం జాతరకు 32వేల ప్రయాణికులను తరలించడం జరి గిందని, ఈ జాతరకు సుమారు 70వేలకు పైన ప్రయాణికులను తరలిస్తామని అన్నారు. మేడారం జాతరకు కు వెళ్లే మహిళా ప్రయాణికులకు మహాలక్ష్మి ద్వారా ఉచిత ప్రయాణం కల్పించబడునని,పెద్దలకురూ.250లు, చిన్న పిల్లలకు రూ.140లుగా టికెట్ ధరలను కేటాయించినట్లు తెలిపారు. జాతరకు వెళ్లే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తుగా పోలీస్ బందోబస్తు, ఆర్టీసీ సిబ్బందితో అన్ని సౌకర్యాలను కల్పించడంజరిగిందన్నారు. మున్సిపాలిటీ సిబ్బంది ఎప్ప టికప్పుడు పారిశుద్ధ పనులు చేపట్టడం జరుగుతుందని, మంచినీటి వసతిని స్థానిక లైన్స్ క్లబ్ పరకాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారని, ఆరోగ్య సేవలో ఉండేలా వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

బస్టాండ్ జాతర ప్రాంగణంలో దొంగలు సంచరించే అవకాశాలు మెం దుగా ఉంటాయని అందుకు జాతరకు వెళ్లే భక్తులు తగు జాగ్రత్తలు తీసుకో వాలని కోరారు. మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా సకల సౌకర్యాలు కల్పించేలా ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేక చర్యలను చే పట్టిందని అన్నారు. అనంతరం ఏసీపీ కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో బస్సును ప్రా రంభించి ప్రయాణికులతో బస్సు నడిపారు. ఈకార్యక్రమంలో సిఐ రవిరాజా, ఎస్సై రమేష్, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, లైన్స్ క్లబ్ సభ్యులు , మున్సిపాలిటీ సిబ్బంది, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే సమ్మక్క సారక్క బంగారం ప్రసాదం

సమ్మక్క-సారలమ్మ భక్తుల ఇంటి వద్దకే బంగారం ప్రసాదమును అందజేయనున్నట్లు పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచంద్ర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ లాజిస్టిక్స్ వారిచే గొప్ప సువర్ణ అవకాశం సమ్మక్క- సారక్క జాత రకు వెళ్లే భక్తులకు తమ ఇంటి వద్దకే సమ్మక్క-సారక్క బంగారం ప్రసాదం తె ప్పించి ఇవ్వబడునన్నారు. భక్తులు కేవలం రూ.299లు చెల్లించి రసీదు పొందిన వారికి మేడారం జాతర ముగిసిన తర్వాత బంగారం ప్రసాదమును ఇంటి వద్ద కు వచ్చి వారికి ఇవ్వబడును. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. మిగతా వివరాలకై పరకాల ఆర్టిసి డిపో పరిధిలోని మార్కెటిం గ్ ఎగ్జిక్యూటివ్ ప్రశాంతును సంప్రదించాలని ,మిగతా వివరాలకై 9154298764 ఫోన్ నంబర్లు సంప్రదించాలని డిపో మేనేజర్ రవిచంద్ర కోరారు.

జాతరలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి : ఎంపీడీవో



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారు జోగంపల్లి గ్రామంలో జరిగే మినీ సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎంపీడీవో ఫణి చంద్ర అధికారులకు సూచించారు. మినీ జాతర ప్రాంగణంలో జరుగుతున్న పనులను సోమ వారం ఎంపీవో రంజిత్‌కుమార్‌తో కలిసి ఆయన సందర్శించి పరిశీలించారు. జాతర నిర్వహణకు కొప్పుల, మైలారం, పెద్దకోడపాక, జోగంపల్లి, గోవిందాపూర్ గ్రామాల నుండి 30 మంది మల్టీపర్పస్ సిబ్బంది, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు జాతర విధులు కేటాయించినట్లు తెలిపారు. జాతరకు ఎంతమంది భక్తులు వస్తారని జాతర నిర్వహణ కమిటీ చైర్మన్ అబ్బు ప్రకాశ్‌రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ పోలీస్ అధికారుల నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు. అనంతరం ప్రగతిసింగారం, నేరేడుపల్లిలో నర్సరీలను సందర్శించి పరిశీలించారు. నర్సరీల్లో సీత జడ, పండ్ల మొక్కలు నాటాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, ఏపీవో కీర్తి అనిత, గ్రామస్తులు దూదిపాల చంద్రారెడ్డి పాల్గొన్నారు.

ప్రమాద నివారణ చర్యలు చేపట్టిన పోలీసులు

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కౌకొండ, ధర్మారం, కంఠాత్మకూర్ నుండి పరకాలకు వెళ్లే ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుండడంతో అలాగే మేడారం జాతరకు ప్రయాణికుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున రోడ్డు ప్రమాదాల నివారణకై పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరకాల ఎస్ఐ రమేష్ ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ అమ్మవార్ల జాతరకు వెళ్లే వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని రోడ్డు ప్రమాదాల నివా రణ కై ప్రధాన రహదారులపై స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలో ఎలకంటి రాములు అనారోగ్యంతో సోమవారం మతి చెందగా విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కడివెండి నరేందర్ చారి, సంఘం నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి రాజేందర్ చారి, బండ్ల రాజు చారి, బండ్ల రమేష్ చారి, క్రిష్టాది సాంబయ్య చారి, రవీందర్ చారి, కడివెండి బిక్షపతి చారి, రాజు చారి, తదితరులు పాల్గొన్నారు.

జవాన్ కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-కమలాపూర్



మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన సిఆర్‌పీఎఫ్ జవాన్ తెప్ప శ్రావణ్ కుమార్ శనివారం రాత్రి ప్రమాదవశాత్తు రైలు కింద పడి మతి చెందిన విషయం తెలిసిందే. శ్రావణ్ భౌతికకాయానికి ఆదివారం సాయంత్రం సిఆర్పిఎఫ్ సిబ్బంది అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిపించారు. కాగా అంత్యక్రియలకు అధికారులు రూ.50 వేలుమంజూరు చేశారని సిఆర్పిఎఫ్ ఇన్‌స్పెక్టర్ తిరుపతి బాంది తెలిపారు. శ్రావణ్ కుటుంబ సభ్యులకు ఇన్‌స్పెక్టర్ తిరుపతి బాంది, హెడ్ కానిస్టేబుల్ శంకర్‌లు శ్రావణ్ కుటుంబ సభ్యులకు రూ.50వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మి రవీందర్, మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య, కారోబార్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

నూతనంగా ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్‌ను కాంగ్రెస్ నాయకులు కలిసి పూలబొకే అందించి శాలువాతా సన్మా నించారు. ఈకార్యక్రమంలో గొర్రె మహేందర్, తంగళ్ళపల్లి రమేష్, వె ల్తూరి రత్నాకర్, గొడిశాల నరేష్ గౌడ్, శీలం అనిల్ కుమార్, పాక రమేష్, గొడిశాల రాజయ్యగౌడ్,అంబాలస్వామి, భాస్కర్, ఈర రమేష్, చల్ల మల్లికార్జున్ తది తర నాయకులు పాల్గొన్నారు.

జాతర విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- **ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్**

నవతెలంగాణ-ఆత్మకూరు



అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతరలో విధుల నిర్వహించే పోలీసులు అప్రమత్తంగా ఉండాలని డీసీపీ రవీందర్ అన్నాడు. సోమవారం జాతర బందోబస్తు కోసం333 మంది పోలీసు అధికారులు హాజరయ్యారు.వారికి డీసీపీ ది శా నిర్దేశం చేశారు. జాతర విజయవంతానికి పోలీస్ లు కషి చేయాలన్నారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విధులను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, సిఐ సంతోష్, రవిరాజు, ఎస్సై ప్రసాద్ ఎస్సైలు విధులకు హాజరైన పోలీసు అధికారులు పాల్గొన్నారు.

హెచ్చరిక బ్యానర్ ఏర్పాటు

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని హౌజుబుజుర్గ 163వ జాతీయ రహదారిపై ఉన్న కటాక్షపూర్ పెద్దచెరువులో మేడారం జాతరకు వెళ్లి వచ్చే ప్రయాణికులు చెరువు సేదతీరుతూ చెరువులో ఈతకై స్నానాలకు వెళుతుంటారు. అలా చెరువులోకి వెళ్ళొద్దంటూ మొసలి గుంతలు ఉన్నాయని హెచ్చరిస్తూ స్థానిక సమైక్య యూత్ అసోసియేషన్ సభ్యులు హెచ్చరిక బ్యానర్లు ఎస్ఐ ప్రసాద్ ప్రారంభించారు. మేడారం జాత ప్రయాణికులు చెరువులో దిగడం వద్దని మొసల్లు ఉన్నాయని ఎస్ఐ ఈ సందర్భంగా తెలిపారు. సమైక్య యూత్ అసోసియేషన్ సభ్యులు హెచ్చరిక బోర్డ్ బ్యానర్ లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం గౌరవ అధ్యక్షులు ఖాసీం, యూత్ అధ్యక్షులు దినేష్, ఉపాధ్యక్షులు అజ్మత్, సలీమ్ పాషా, సలహాదారులు మహిమూద్, కరీం పాల్గొన్నారు.

ఆత్మకూరు నుండి మేడారంకు బస్సులు

నవతెలంగాణ-ఆత్మకూర్



ఆత్మకూరు మండల కేంద్రం నుండి మేడారం జాతర కు వెళ్లేందుకు భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులను ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించాడు. హైదరాబాద్ రాణిగంజ్ డిపో చెందిన బస్సుల ద్వారా మేడారం కు భక్తులను తరలిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాణి గంజ్ డిపో మేనేజర్ లక్ష్మీ, ధర్మ అసిస్టెంట్ మేనేజర్ రామారావు, సిఐ జర్నల్ మల్లయ్య సూపర్వైజర్లు సి ఎస్ రెడ్డి రవీందర్ రెడ్డి సీఆర్సీ ధర్మేందర్ కండక్టర్ జీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పశుసంవర్ధక శాఖ మంత్రిని ప్రకటించాలి

- **జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగయ్య**



నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ మంత్రిని కేటాయించాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం జిఎంపిఎస్ ఆఫీస్ బేరర్సల మావేశం జిల్లా అధ్యక్షులు శాతబోయిన రమేష్ అధ్యక్షతన రాంనగర్ హనుమకొండలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు దాటుతున్న కొన్ని శాఖలకు మంత్రులుగా కేటాయించి ముఖ్యమైన పశుసంవర్ధక శాఖ మంత్రిని కేటాయించకపోవడాన్ని సంఘం తీవ్రస్థాయిలో మండిపడింది. మూగజీవాలకు మందులు ఇతర సమస్యలు సభ దష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేసుకునేందుకు మంత్రి లేకపోవడం మా సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావన రావడంలేదని అన్నారు. గత ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్ల పంపిణీ పథకాన్ని అసెంబ్లీలో దాన్ని గురించి మాట్లాడే వారు లేకపోవడం గొర్రెల పంపిణీ కోసం 1.16.000 వేల మంది డీడీలు కట్టి రెండు సంవత్సరాలు అవుతున్న టిఆర్ఎస్ ప్రభుత్వం గొర్ల పంపిణీ చేయకుండా మోసం చేసిందని దీనితో గొర్రెల మేకల పెంపకం దారులకు తీవ్ర నష్టం వాటిల్లో తోందని దీంతోపాటు అప్పులు తెచ్చిన వాటికి మిత్తిలు పెరిగి అప్పుడు పెరిగి తీవ్రంగా అన్యాయం జరుగుతుందని అన్నారు. వెంటనే పశుసంవర్ధక శాఖ మంత్రిని కేటాయించి మా సమస్యల పరిష్కారం కోసం కషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గంటే సమ్మయ్య వేల్పుల రమేష్, బండారి నారాయణ, చిగుర్ల చేరాలు, బండి పర్వతాలు, పోటు రాజ్ కుమార్. పిండి రమేష్. తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థినుల మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

- విద్యార్థి నిరుద్యోగ జెఏసీ జిల్లా చైర్మెన్ పంతం విజయేందర్



నవతెలంగాణ-తొర్రూరు

గురుకులాల్లో విద్యార్థినిల మరణాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి అందుకు బాధ్యులైన దోషులను కఠినంగా శిక్షించాలని విద్యార్థి నిరుద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ పంతం విజయేందర్ డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మరణాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యాపేట గురుకుల పాఠశాలలో అస్మిత అనే విద్యార్థిని బలవన్మరనానికి పాల్పడిన సంగతి తెలిసిందేనని, ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించి సమగ్ర విచారణ జరిపించాలని ఆయన కోరారు. అయితే ఈ నెలలోనే అదే గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థిని వైష్ణవి అనుమానాస్పద స్థితిలో మరణించిందని, విద్యార్థులు గురుకుల పాఠశాలలో ఉండడానికి భయాందోళనలకు గురవుతున్నారన్నారు. గురుకులాల్లో జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలకు కారణం ఏంటో రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థుల సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పూర్తిస్థాయిలో సంక్షేమ శాఖ మంత్రిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లాప్రదాన కార్యదర్శి వెలిశాల శ్యామ్, ఉపాధ్యక్షులు పంతం సురేందర్, రాజు, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్లు

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజల సమస్యలను తక్షణం స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా అధికారులని ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించి 84 విజ్ఞప్తులు స్వీకరించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన సుతారపు సరళ సర్వే నెంబర్ 551/12సిలో 3ఎకరాలు అసైన్డ్ భూమి కొనుగోలు చేసి 25 సంవత్సరాలు అయ్యిందని పట్టా ఇవ్వాలని, మరిపెడకు చెందిన మారంరాజు, వెంకటప్పారావు దరఖాస్తు ఇస్తూ 405, 406లలోని 5 ఎకరాలు తనకు విక్రయించిన కొమ్ము సత్యనారాయణనే తన పేరుపై పట్టా చేయించుకున్నారని, జిల్లాలోని చెరువులు, కుంటల్లోని అక్రమ కట్టడాలు తొలగించాలని తోట యాదగిరి, శ్రీను, గురుమూర్తి దరఖాస్తు అందించారు. పి.అనంత్ సీరోలులోని 65,66లలో సర్వేయర్ కొందరితో కుమ్మక్కై ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కురవి మండలం రాజోలులో ఎస్కే.సైదులు ముస్లిం మైనారిటీలమని, వచ్చే రంజాన్‌కు ఆర్థిక సహాయం అందించాలని దరఖాస్తులు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందించిన ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్ టొప్పో, జెడ్పీ సీఈఓ రమాదేవి,అధికారులు పాల్గొన్నారు.





జనగామకలెక్టరేట్ : ప్రజావాణిలో వివిధ సమస్యలతో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో సమావేశ మందిరంలో ఆయన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్‌లతో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా 54 అర్జీలను ఆయన స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందించి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతక ముందు పెండింగ్‌లో ఉన్న అర్జీలను పరిష్కరించేందుకు శ్రద్ధ తీసుకోవాలని, పెండింగ్ అర్జీలను ఆయన స్వయంగా పరిశీలించారు. తన భర్త మరణించినందున తనకు ఆధారం కరువైందని, తనకు తగిన ఉపాధి చూపించాలని లింగాలగణపురం మండలం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన చిలుకూరి జ్యోతి ఉపాధి శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. జనగామ మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన రెడ్డబోయిన గణేష్ తన పాసుబుక్కులో తమ పేరు నమోదు చేయాలని జనగామ తహసిల్దార్‌కు విన్నవించుకున్నారు. స్టేషన్‌ఘన్పూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎల్లమ్మ తనకు డబల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయాలని స్టేషన్‌ఘన్పూర్ ఆర్డీవోకు అర్జి ద్వారా విన్నవించారు. రఘునాథపల్లి మండలం సోమరాజుపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి పట్టా పాసు బుక్కులో సవరణ చేయాలని ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. జనగామ జిల్లాలో ప్రభుత్వ ఎస్సీ బాలుర పాఠశాలలో వాచ్‌మెన్‌గా పనిచేస్తూ ఇటీవల మహబూబాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లిన ఏ.శ్రీనివాస్ తనకు సర్వీస్ బుక్ అందజేయవలసిందిగా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారికి దరఖాస్తు ఇచ్చారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ ద్వారా బెస్ట్ అవైలబుల్ స్కీంలో షెడ్యూల్ కులాల విద్యార్థులకు అరవిందో హై స్కూల్ జనగామ సుమారు151మంది విద్యార్థులకు అడ్మిషన్ ఇచ్చినప్పటికీ స్కూలు యాజమాన్యం ఉచిత విద్యతోపాటు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు,బట్టలు, స్టేషనరీ తదితర వస్తువులు ప్రతీ సంవత్సరం ఇవ్వడంలేదని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం యాదాద్రి జోన్ కోఆర్డినేటర్ జేరుపోతుల ఉపేందర్ ఫిర్యాదు చేశారు. చీటకోడుర్ రిజర్వాయర్ నిండినప్పుడు గేట్లు ఎత్తివేయడంతో కిందికి వరద నీరు ప్రవహించినప్పుడు గ్రామ పరిధిలో కల్వర్టు పుట్టుకపోయిందని, వెంటనే పునర్ నిర్మించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, జనగామ అసెంబ్లీ కాంటెస్ట్ ఎమ్మెల్యే యాసారపు కర్నాకర్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, డిఆర్డిఓ మొగులప్ప, సిపిఓ ఇస్మాయిల్, డీఈవో రాము, పౌరసరఫరాల శాఖ అధికారి రోజా రాణి, డిడబ్ల్యుఓ జయంతి, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, కలెక్టరేట్ ఏవో రవీందర్, డిపిఓ రంగాచారి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలి : అభి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ పట్టణంలో కార్పొరేట్ విద్యాసంస్థల పేరుతో చేస్తున్న దోపిడీని అరికట్టేందుకు కృషి చేయాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యకు వినతిపత్రం అందజేశారు. గత రెండు సంవత్సరాల నుండి వైష్ణవి హై స్కూల్ పేరుమీద పర్మిషన్ తీసుకొని శ్రీ చైతన్య పేరుతో విద్యార్థులను దోచుకుంటున్నారని పేర్కొన్నారు. తమ పోరాటం మేరకు పాఠశాలను అధికారులు మూసేసారని, కానీ అదే అధికారులు దొంగదారుల్లో యాజమాన్యాలకు తిరిగి పర్మిషన్ ఇచ్చారని ఫిర్యాదు చేశారు. ఐఐటి, సీబీఎస్ఈ, టాలెంట్ టెస్ట్ అని వివిధ రకాలుగా విద్యార్థులను మోసం చేస్తూ అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా హాల్ టికెట్స్ అని వంక పెట్టి బెదిరిస్తూ విద్యార్థులను మానసికంగా టార్చర్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జనగామ పట్టణ అధ్యక్షులు కార్తీక్, ధీరజ్, వేణు పాల్గొన్నారు.



లేబర్‌కార్డుతో ఉచిత ఆరోగ్య పరీక్షలు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

సీఎస్సీ హెల్త్ కేర్ ద్వారా జిల్లాలోని వివిధ గ్రామాలలో లేబర్ కార్డు కలిగిన వారికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ రామంచ సుమన్ తెలిపారు. సోమవారం పాలకుర్తి మండలంలోని తిరుమలగిరి, నర్సింగాపూర్ తండ, కోతులబాధ గ్రామాలలో 134మందికి బీపీ, షుగర్, థైరాయిడ్ మొదలగు పరీక్షలు నిర్వహించి వారి వద్ద నుండి శాంపిల్స్ సేకరించామని, రిపోర్టు వారికి అందిస్తామని సుమన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.మల్లేశం, యస్.విందు, టీ.సందీప్ టెక్నీషియన్స్,మాజీ సర్పంచులు, ప్రజలు పాల్గొన్నారు.



గణేష్ టౌన్ షిప్‌లో చోరీకి ప్రయత్నం

- ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో గణేష్ టౌన్‌షిప్‌లో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పలు ఇండ్లలో దోపిడీకి ప్రయత్నం చేసినట్లు ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు.గణేష్ టౌన్‌షిప్‌లో నివాసం ఉంటున్న జాటోత్ సునీల్, మహేశ్వరం శ్యామ్, యమున ఇంట్లోకి చొరబడి సామాగ్రి, వస్తువులు చిందరవందరగా విసిరి పారేశారని బాధితులు తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై, సీఐ శ్రీనివాస్ యాదవ్, క్లూజ్ టీం బృందంతో సంఘటన స్థలానికి చేరుకొని ఆధారాలను, వివరాలు సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. మండల ప్రజలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

రోడ్డు మంజూరుకు హామీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని బండ్లగూడెం గ్రామ నుంచి మర్రితండాకు రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరిని సోమవారం బండ్లగూడెం గ్రామస్థులు మర్యాదపూర్వకంగా కలిశారు. బండ్లగూడెం నుండి వయా కాషావాడ మర్రితండ వరకు రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అందుకు సానుకూలంగా స్పందించి రానున్న బడ్జెట్‌లో నిధులు కేటాయించేందుకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాపోలు శ్రీనివాసు, వేమల్ల లింగారెడ్డి, అముదల రామ్ నర్సిరెడ్డి, శెట్టిపల్లి వెంకట నరసింహారెడ్డి, శెట్టిపల్లి దయాకర్ రెడ్డి, కంచర్ల సంజీవరెడ్డి, యార వెంకట్ రెడ్డి, దుంబాల భాస్కర్ రెడ్డి, మార్పు శ్రీనివాస్ రెడ్డి, గవ్వల మల్లేశం పాల్గొన్నారు.



బీజేపీ మతోన్మాద ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా... సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్

ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాలి



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ మతోన్మాద ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ప్రజాఉద్యమాలు ఉధృతం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజులు అన్నారు. ఆదివారం పాలకుర్తి మండలంలోని గూడూరు గ్రామంలో సీపీఎం సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ జ్యోతి (సంఘం) సోమయ్య సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢసానుభూతిని తెలిపారు. అనంతరం జరిగిని సమావేశానికి మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడుతూ కమ్యూనిస్టు (సీపీఎం)లో జ్యోతి సోమయ్య రైతాంగం కార్మికులు అట్టడుగు వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన నాయకులని, రాజకీయాల్లో వివిధ మార్పులు వచ్చినను తాను నమ్మిన సిద్ధాంతం కోసం మరణించేంత వరకు పని చేసిన వ్యక్తి అని అన్నారు. ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల జీవితాల్లో మార్పు కోసం సోమయ్య పని చేశారని వారాన్నరు. వారి పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. భూస్వాములకు దొరలకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర ఎర్రజెండాకు దక్కిందన్నారు. ఢిల్లీలో రైతులు చేస్తున్న ఉద్యమంపై దౌర్జన్యం ఆపాలని హెచ్చరించారు.

బిజెపి ప్రజా అనుకూల విధానాలు అనుసరించాలని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ నెరవేర్చాలని లేనియెడల ప్రజలు సరైన సమయంలో తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, ఎండి షబానా, మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి మదర్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి జ్యోతి ఉపేందర్, బెల్లి సంపత్,గుండెబోయిన రాజు, నక్క యాకయ్య, వడ్లకొండ సుధాకర్, ముక్కెర రాజు, పనికిరా రాజు, పనికిర భాస్కర్, ఎల్లయ్య, తోటరాజు,వారికుటుంబ సభ్యులు జ్యోతి సోమలక్ష్మి, రవి, రజిత, రేణుక, తోటకూరి శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దారును కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-గూడూరు

నూతనంగా వచ్చిన తహసీల్దార్ బాధ్యతలు చేపట్టిన శ్వేతాను కార్యాలయంలో మండల కమిటీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఏజెన్సీ మండలంలో పలు సమస్యలు ఉన్నాయని పరిష్కరించాలని కృషి చేయాలని తహసీల్దారులు కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నూకలసురేందర్ యాదవ్, టౌన్ అధ్యక్షులు చీదురువెంకన్, కో ఆప్షన్ సభ్యులు ఎండి రహీం, సీనియర్ నాయకులు వల్లపు శ్రీనివాస్,బమాజీ టౌన్ అధ్యక్షులు ఎదునూరి వెంకన్న ప్రచార కార్యదర్శి భూక్య సురేష్ నాయక్, గూడూరు మండల టిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ ఎల్లయ్య, సీనియర్ నాయకులు బెజ్జం రమేష్, సంపంగి రామన్న, టౌన్ ఉపాధ్యక్షులు మండల కుమార్ మాలోతు రాజారాంలు పాల్గొన్నారు.

కులగణనకు ఆమోదం పట్ల హర్షం

నవతెలంగాణ-రఘునాథపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో కులగణనకు ఆమోదం తెలుపుతూ తీర్మానం చేసిన సందర్భంగా బీసీ రాజ్యాధికార సమితి జనగాం జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం అయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు న్యాయం జరుగుతుందని అదేవిధంగా త్వరలో ఏర్పాటు చేయనున్న మంత్రివర్గంలో ఎస్సీ బీసీలకు పెద్దపీట వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉపముఖ్యమంత్రితో పాటు మంత్రుల బీసీలకు అవకాశం ఇవ్వాలని కోరారు.

గీత కార్మికునికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-చిన్నగూడూరు

తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో గీత కార్మికుడికి తీవ్ర గాయాలు అయిన సంఘటన హైదరాబాద్ శివారులో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జయ్యారం గ్రామానికి చెందిన గునిగంటి వీరన్న కొంత కాలం క్రితం బతుకు తెరువు కోసం హైదరాబాదు శివారు ఘట్కేసర్‌కి వెళ్లారు.రోజు మాదిరిగానే తాడిచెట్టు ఎక్కుతుండగా పక్కనే ఉన్న విద్యుత్ వైరు తగలడంతో తీవ్ర గాయాలతో కింద పడిపోయారు. గుర్తించిన స్థానిక, బంధువులు వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు.

గూడూర్ ఎస్సైగా నగేష్



నవతెలంగాణ-గూడూరు

గూడూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా సిహెచ్ నగేష్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో కొత్తగూడ మండలం ఎస్సైగా పనిచేస్తూ గూడూరు బదిలీపై వచ్చారు. గూడూరులో ఎస్ఐగా పనిచేసిన రాణా ప్రతాప్ మహబూబాబాద్‌కు బదిలీపై వెళ్లారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా వరంగల్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యను నియమించినందుకు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు సోమవారం పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు గాదపాక భాస్కర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల రాజీవ్ గాంధీ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తూ ప్రాధాన్యత నివ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ళ ఆదినారాయణ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు జలగం కుమార్, మాజీ ఎంపీపీ యాకసోమయ్య, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, కుదరబాద్ ఎస్సి సెల్ అధ్యక్షులు గాదారి మహేందర్, తిరుమలగిరి ఎస్సీ సెల్ గాదరి శ్యామ్, గాదేపాక నాగన్న, ఎడవల్లి వెంకటేశ్వర్లు, ఎడవల్లి కుమార్, కడారి సోమయ్య, కొంగరి రాములు, దండుపల్లి ఆంజనేయులు, గుగ్గిల సాయిలు, మునిగే నరేష్, గోగుల సంపత్, గడపురం భాస్కర్, గాదరి సోమయ్య, నీరటి చంద్రయ్య, నరగని ఎల్లయ్య, మౌర్య సుధాకర్, మారేపల్లి మారయ్య పాల్గొన్నారు.

సిరిసిల్ల రాజయ్యను కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య (బాపు)ను నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్ట రఘుపాల్ రెడ్డి, ఇనుగాల వెంకటేశ్వర్ రెడ్డి, చెవుల యాదగిరి, కేశిరెడ్డి లక్ష్మారెడ్డి, రావులపల్లి చంద్రమౌళి, జానీపాషా, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ హాస్టల్‌ను పునర్‌ప్రారంభించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

డివిజన్ కేంద్రంలోని మోడల్ హాస్టల్‌ను పునర్‌ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం కన్వీనర్ సందీప్ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల ఇంటర్ మీడియెట్ వసతి గృహం తిరిగి ప్రారంభించాలని గత ఎమ్మెల్యేకు, కలెక్టర్‌కు పలుమార్లు వినతిపత్రం అందించిన ఫలితం లేకుండా పోతోందన్నారు. రెండేళ్లుగా మూతబడిన హాస్టల్‌ను ఎందుకు ప్రారంభించరని ప్రశ్నించారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా తక్షణమే ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అట్ల రాజు, నవీన్, వినయ్, ప్రణయ్, పవన్, హరీష్, గోనెల రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినట్లు మహబూబాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ అంబరీష తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం సందర్శించి సంబంధిత రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది పనితీరు మెరుగుపరచుకొని ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు కృషి చేయాలన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో వారి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. డెలివరీలు ప్రభుత్వ ప్రభుత్వ దావాఖానలోనే చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శాంతమ్మ, హెచ్ఈఓ వెంకటేశ్వర్లు, యూడిసి అనిల్ కుమార్, స్టాఫ్ నర్స్ పద్మ, సూపర్వైజర్ సిహెచ్.మంగమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.



బీఎల్ఓలను ఎప్పటికప్పుడు పరిశీలించాలి : కలెక్టర్ శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

బీఎల్ఓలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. సోమవారం హైదరాబాదు నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, పింకేశ్ కుమార్‌లతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బీఎల్ఓలను పరిశీలించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఫారాలను పూర్తి చేయాలని, ఓటర్ల నమోదు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రతివారం పొలిటికల్ పార్టీ సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఓటర్ల జాబితాలోని డూప్లికేట్ ఓటర్లను తొలగించాలన్నారు. ప్రతిరోజు ఓటర్ల జాబితాపై రిపోర్ట్ పొందుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సువాసిని, ఏవో రవీందర్, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, ఆర్డీవో స్టేషన్‌ఘన్పూర్ రామ్మూర్తి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమయ పాలన పాటించని వార్డెన్ల పైన చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-తొర్రూరు

సమయ పాలన పాటించకుండా విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సంక్షేమ హాస్టళ్ల వార్డెన్లపై తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో ఏవో నారాయణ మూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ వార్డన్లు తమ ఇష్టారీతిగా వ్యవహరిస్తూ హాజరుకాకున్న అంటెడెన్స్ వేసుకుంటున్నారని తెలిపారు. చాలా హాస్టళ్లలో సరిగ్గా మెనుచార్ట్ కూడా లేదని, నిబంధనలు పాటించడం లేదని వీరి ఆగడాలకు జిల్లా అధికారుల అండదండలు ఉండడంతో రెచ్చిపోతున్నారని ఆరోపించారు. హాస్టళ్లలో ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహించడం లేదని అన్నారు. మెను ప్రకారం భోజనం పెట్టకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. తక్షణమే అలాంటి వారి పై చర్యలు తీసుకోవాలని, లేని యెడల పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సమంత్ నాయకులు చరణ్, మహేష్, సోని, మహేష్ పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండలాధ్యక్షునిగా బాబయ్య



నవతెలంగాణ-పాలకుర్తి

టీఎస్ యూటీఎఫ్ మండలాధ్యక్షునిగా మండలంలోని కురుమగూడెం పాఠశాల పనిచేస్తున్న వల్మిడి గ్రామానికి చెందిన వీరమల్ల బాబయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన పీఎస్ యూటీఎఫ్ మహాసభకు ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్, పరిశీలకులుగా టీ.హేమలత, మండల ఉపాధ్యక్షునిగా తోట వెంకట్, ఉపాధ్యక్షురాలుగా ఆర్.సరస్వతి, ప్రధాన కార్యదర్శిగా చిదురాల రమేష్, కోశాధికారిగా గంధసిరి ప్రసాద్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, హేమలత మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్ డిఏలను వెంటనే విడుదల చేయాలని, పిఆర్సిని వేగవంతం చేయాలని, ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉపాధ్యాయులకు వెంటనే ప్రమోషన్లు ట్రాన్స్ఫర్లు చేపట్టి కొత్త డీఎస్సీ నియామకాన్ని చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో షాగ నరసయ్య, మరియ జత్మత, తమ్మి మధు, పి.నర్సయ్య,వై.విజయరాణి, ఇమ్మడి శైలజ, టి.సమ్మయ్య, గబ్బెట రమేష్, వంగ నాగరాజు, రాంప్రసాద్, డి.రాములు, సుకేందర్, టి.సునీత, ఐ.కవిత ప్రసూనా, నేతి కొండయ్య, యాకయ్య, ఎల్లయ్య, సిద్ధ శిరీష, విష్ణుమూర్తి,ఉదయశ్రీ, మంజులా అగర్వాల్, రవి పాల్గొన్నారు.

తెలంగాణ కళా వేదిక జనగామ జిల్లా అధ్యక్షులుగా ఎల్లయ్య



మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన బుగ్గిళ్ళ ఎల్లయ్యను తెలంగాణ కళా వేదిక జనగామ జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి కిరణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి గజవెల్లి ప్రతాప్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కాంగ్రెస్ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు ఆధ్వర్యంలో కళా ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత పాలకులు కళాకారులను విస్మరించారని, కళాకారుల సమస్య పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు.



జాతర పనులను పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-మొగుళ్లపల్లి

మండలంలోని మొగుళ్లపల్లి ములకల పల్లి రెండు గ్రామాల మధ్య ఈ నెల 21 నుంచి 24వరకు జరిగే సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతరను పనులను స్పెషల్ ఆఫీసర్ సునీత, తాహసిల్దార్ సునీత, ఎంపీడీఓ జయశ్రీలు సోమవారం పరిశీలించారు. పరిసర ప్రాంతాలలో మంచినీటి వసతిని, టాయిలెట్స్, స్నాన గట్టాలను, వారు పరిశీలించారు. ప్లాస్టిక్ నిషేధంకు జాతర ఉత్సవ కమిటీ సహకరించాలని జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆమె కోరారు. వారి వెంట సునీత, ఆర్ఐ సురేందర్‌రెడ్డి, సమ్మక్క సారలమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, మల్సాని నరసింగారావు, ఉత్సవ కమిటీ సభ్యులు ఉన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 26 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. హైదరాబాద్‌లోని ప్రజా భవన్ నుంచి సిఫార్సు చేసిన ప్రజా సమస్యలకు వెనువెంటనే పరిష్కరించి ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు.



9మంది వేటగాళ్లు బైండోవర్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

అటవీ జంతువుల వేటకు విద్యుత్ తీగలను అమర్చిన పలిమెల మండలంలోని పలు గ్రామాలకు చెందిన తొమ్మిది మంది వ్యక్తులను పలిమెల పోలీసులు పట్టుకొని సోమవారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై తమాషారెడ్డి మాట్లాడుతూ అడవి జంతువులను వేటాడేందుకు పంట పొలాల చుట్టూ రక్షణ కోసం విద్యుత్ తీగలను ఉపయోగించకూడదని హెచ్చరించారు. ఎవరైనా ఈ విధంగా వాడుతున్నట్లు తెలిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, ఎలాంటి ప్రమాదం జరిగినా ఆ ప్రమాదానికి కారణమైన వారిపై రౌడీ షీట్, హత్యానేరం కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.



ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గానికి సన్మానం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల ప్రెస్‌క్లబ్‌లో నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సన్మానించారు. ఆదివారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కమిటీ మర్యాద పూర్వక ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కొత్తపెల్లి రామచంద్రమూర్తి జర్నలిస్టుల సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. జర్నలిస్టుల నివేశ స్థలాలు ఇండ్ల, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే దష్టికి తీసుకుపోగా స్పందించారు. తమ ప్రభుత్వం జర్నలిస్టులకు ఎలాంటి సమస్య వచ్చినా ఆదుకుంటుందని అన్నారు.



కేవీపీఎస్ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో సోమవారం కేవీపీఎస్ రాష్ట్ర డైరీని ఎస్సై కే ప్రసాద్ ఆవిష్కరించారు. అనంతరం కేవీపీఎస్ మండల నాయకులు మాట్లాడుతూ కేవీపీఎస్ డైరీలో మహనీయులు మహాత్మజ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్రలు, ప్రజలకు ఉపయోగపడే చట్టాలు, రిజర్వేషన్లు, తదితర విషయాలను డైరీలో పొందుపర్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చేకూర్తి చంద్రయ్య కార్యదర్శి కుమ్మరి రాజయ్య పాల్గొన్నారు.



తహసీల్దార్ ఎదుట ఇద్దరు బైండోవర్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

పలిమెల మండల కేంద్రంలోని కుమ్మరి సారయ్య, పెగడపల్లి గ్రామానికి చెందిన కొర్ర వీరుపాల్‌ను సోమవారం ఎస్సై తమాషారెడ్డి లక్ష రూపాయల పూచీకత్తుపై తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఇటీవల నమ్మదగిన సమాచారం మేరకు కుమ్మరి సారయ్య ఇంటి వద్ద సోదా చేయగా కుమ్మరి సారయ్య తనకు గుడుంబా సరఫరా చేస్తున్న మహాముత్తారం మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన వీరుపాల్‌లను అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేసినట్టు తెలిపారు.



కలెక్టర్‌కు డీపీఆర్వో పుష్పగుచ్ఛం అందజేత

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పౌర సంబంధాల అధికారి ఎస్ శ్రీనివాస్‌రావు జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రాను సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీనివాసరావును జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు నియమిస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఎం.హనుమంతురావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. భూపాలపల్లి జిల్లా పౌర సంబంధాల అధికారిగా ఓడీపై విధులు నిర్వహిస్తున్న వి. శ్రీధర్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లాకు బదిలీ కాగా ఆయన స్థానంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓ.డి పై పని చేస్తున్న పౌర సంబంధాల అధికారి ఎస్.శ్రీనివాస్‌రావును తిరిగి భూపాలపల్లి జిల్లా డీపీఆర్వోగా కేటాయించారు. దీంతో శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. కాగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందించారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి

2.25కోట్ల అభివద్ధి పనులకు శంకుస్థాపన

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



నవతెలంగాణ-మొగుళ్లపల్లి

గ్రామాల్లోని మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గంగ సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో సుమారు రెండు కోట్ల25లక్షల అభివద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.వివిధ గ్రామాల్లో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతూ పట్టణాలకు దీటుగా పల్లెల అభివద్ధికి కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ లతోపాటు ఇచ్చిన హామీలను దశలవారీగా తప్పక అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వాలు ప్రజలను మాయమాటలతో నమ్మించి మోసం చేసిందని మండిపడ్డారు. నిష్పక్షపాతంగా పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సునీత, తహశీల్దార్ సునీత, ఎంపీడీఓ జయశ్రీ, జెడ్పీటీసీ జోరుక సదయ్య, వైస్ ఎంపీపీ రాజేశ్వర్‌రావు, అర్‌ఐ సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి, నాయకులు లింగారావు, రాజు, రాము, రఫీ, రమేష్, కొమురయ్య, సుదర్శన్, రవీందర్, బక్కిరెడ్డి, పరుశరాములు, పున్నంచందర్‌రావు,జాతర కమిటీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణ జాబితాను అందించాలి



అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణ నేపథ్యంలో భాగంగా అన్ని శాఖల అధికారులు వారి వారి సిబ్బంది జాబితా అందజేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల్లోని అన్ని స్థాయిల సిబ్బంది వివరాలు అందజేయాలని సూచించారు. ఎవరికి మినహాయింపు లేదని, జాబితా ఇవ్వకుంటే సంబంధిత శాఖల అధికారులపై ఎన్నికల సంఘ నియమ నిబంధనల ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వేతనాలు పొందుతున్న ప్రతి సిబ్బంది వివరాలు ఇవ్వాలని, ఇందుకొరకు ట్రెజరీ కార్యాలయం నుంచి జాబితా సేకరించాలని ఆయన సూచించారు. నూరు శాతం డేటా అందజేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి సోమవారం ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారంపై సమీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు సమయపాలన పాటించాలని చెప్పారు. మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ హైదరాబాద్ లో నర్వహించు ప్రజావాణికి జిల్లా నుండి 464 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వీటిలో 262 దరఖాస్తులు సింగరేణి కి సంబంధించినవి కాగా మిగిలిన 202 దరఖాస్తులు ఆయా శాఖలకు సిఫారసు చేశామని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దరఖాస్తు దారులకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కమిటీ అధ్యక్షుని ఎన్నికపై వీడిన ఉత్కంఠ



నవతెలంగాణ-మొగుళ్లపల్లి

మండలంలోని మొగుళ్లపల్లి-ముల్కలపల్లిలో జరగనున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఉత్సవ కమిటీ అధ్యక్షుని ఎన్నికపై ఉత్కంఠ సోమవారం వీడింది. రెండేండ్లకోసారి జరిగే సమ్మక్క జాతరమ్మ జాతరను ఒకసారి మొగుళ్లపల్లికి చెందినవారు అధ్యక్షులుగా ఉంటే మరొకసారి ములకలపల్లి గ్రామానికి చెందినవారు అధ్యక్షులుగా కొనసాగడం ఆనవాయితీగా వస్తుంది. కానీ ఈ సంవత్సరం ములకలపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అధ్యక్ష పదవి కోసం పోటీపడగా దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు జాతర ఉత్సవ అధ్యక్షుని ఎన్నిక కాస్త ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, దష్టికి తీసుకెళ్లడంతో సమస్యలు రాకుండా అధ్యక్షున్ని ఎన్నుకోండని ఎమ్మెల్యే సూచించగా జాతర ఆలయ ప్రాంగణంలో ముల్కలపల్లి గ్రామానికి చెందిన చదువు అన్నారెడ్డిని జాతర కమిటీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ములకలపల్లి జాతర ఉత్సవ కమిటీలో పదమూడు మంది డైరెక్టర్లు ఉండగా అధ్యక్షునిగా చదువు అన్నారెడ్డికి సానుకూలంగా తొమ్మిది మంది డైరెక్టర్లు మద్దతు ఇవ్వడంతో చదువు అన్నారెడ్డి జాతర ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. తన ఎన్నికకు సహకరించిన డైరెక్టర్లకు ఉత్సవ కమిటీ సభ్యులకు గ్రామ ప్రజలకు చదువు అన్నారెడ్డి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.

సైన్స్ టాలెంట్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ





నవతెలంగాణ-మహదేవపూర్

జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సైన్స్ నోడల్ ఆఫీసర్ మడక మధు ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్సు టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ టెస్టులో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి జి. రాంచరణ్ మొదటి బహుమతి సాధించాడు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సూరారం విద్యార్థి అబినేష్, బాలికల పాఠశాల విద్యార్థి విఘ్నేశ్ సంయుక్తంగా రెండో బహుమతి సాధించారు. విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యం బహుమతులు అంద జేస్తూ జిల్లా స్థాయి పోటీలలో కూడా విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు.

మండలంలోని బొమ్మపూర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో స్థానిక జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల ప్రథమస్థానంలో నిలిచారు. మండలంలోని అంబట్‌పల్లి ఉన్నత పాఠశాల రెండోస్థానంలో నిలిచింది. తృతీయ స్థానంలో బాలికల జెడ్పీ ఎస్ఎస్ పాఠశాల నిలిచింది. అనంతరం బొమ్మాపూర్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు శంకరయ్య ను అభినందించారు. విజేతలకు దాత మడ్క మధు బహుమతులను అంద జేశారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు రాజిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మధు, సారంగపాణి, రామకష్ణ, రవీందర్, మేనక, రజిత పాల్గొన్నారు.

రేగొండ : రేగొండ ఉన్నత పాఠశాలలో సోమవారం ఫోరమ్ ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్, తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో 8,9వ తరగతి విద్యార్థులకు ఆన్‌లైన్‌లో సైన్స్ టాలెంట్ టెస్టు నిర్వహించారు.

మండల స్థాయిలో 8వ తరగతిలో ప్రథమ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేగొండ విద్యార్థిని కోలేపాక అంజివర్షిని, రంగయ్యపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన యోగ్యిత ద్వితీయ స్థానంలో ప్రతిభ కనబరిచారు. 9వ తరగతిలో ప్రథమ స్థానంలో రేగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎడ్ల మౌన్య ద్వితీయ స్థానంలో జగ్గయ్యపేట విద్యార్థి ఎండీహైమత్ ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్య క్రమంలో ఇంచార్జ్ వైనాల దేవేందర్, భౌతిక శాస్త్ర ఫోరం బాధ్యులు వేల్పుల రాజు, తెలంగాణ జీవశాస్త్ర ఫోరం బాధ్యులు చైతన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహాముత్తారం : సైన్స్ టాలెంట్ టెస్టులో దొబ్బలపాడ్ మోడల్ స్కూల్ తొమ్మిదో విద్యార్థి రుషిత ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ప్రిన్సిపాల్ రాజు, సైన్స్ టీచర్స్ రాజేంద్రప్రసాద్, పావని, జ్యోతి, టి రాంబాబు, ఉపాధ్యాయ బందం పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.

బాధితుడికి ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాటారం మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన షేక్ అన్వర్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆదుకోవాలని మంత్రి శ్రీధర్‌బాబుకు బాధితుని కుటుంబ సభ్యులు ఇటీవల విన్నవించారు. దీనికి మంత్రి స్పందించి రూ.2.50 లక్షల ఎల్ఓసి మంజూరు చేయించారు. సోమవారం మంత్రి సహాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసీ పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. దీంతో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు బాధితుని కుటుంబ సభ్యులు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.





చత్రపతి శివాజీ 394వ జయంతి

నవతెలంగాణ-చిట్యాల

చత్రపతి శివాజీ 394వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు వెంకటేష్‌గౌడ్ శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు గర్వించదగ్గ విధంగా పరిపాలన కొనసాగించిన చత్రపతి శివాజీని ప్రతి హిందూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఒక పోరాట యోధునిగా తను నమ్మిన ధర్మం కోసం హైందవ ధర్మాన్ని రక్షించడం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన శివాజీ మన దేశంలో పుట్టడం మన భారతదేశ ప్రజలందరికీ అదష్టమని అన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గుండ సురేష్, మండల ఉపాధ్యక్షులు గజనాల రవీందర్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు అశోక్‌చారి, చింతల రాజేందర్, బుర్రి తిరుపతి, గుర్రపు రవి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



టెన్త్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించాలి

టాలెంట్ టెస్టును సద్వినియోగం చేసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించేందుకు విద్యార్థులు టాలెంట్ పరీక్షల్లో పాల్గొనాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు సూచించారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో, కాళేశ్వరంలోని ఆశ్రమ పాఠశాలలో సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టు నిర్వహించారు. అనంతరం కుమ్మరి రాజు మాట్లాడుతూ విద్యార్థుల్లో సజనాత్మకతను వెలికి తీయడం కోసం ఇలాంటి పరీక్ష ఉపయోగపడుతాయని తెలిపారు. పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఈ పరీక్ష ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు.



ప్రభుత్వ ఉపాధ్యాయుడికి సన్మానం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న దాసరి చంద్రమౌళిగౌడ్‌ను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూల కుమారస్వామిగౌడ్ ఆధ్వర్యంలో సన్మానించారు. రవీంద్ర భారతి హైదరాబాద్‌లో వంద కవితల పండుగ, మాతభాష దినోత్సవ కవి సమ్మేళనంలో దాసరి చంద్రమౌళి చేసిన సాహిత్య సేవకు మహతీ సాహితీ కవి చక్రవర్తి బిరుదు అవార్డు వచ్చింది. తమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయునికి అవార్డు వచ్చినందుకు పాఠశాలలో చంద్రమౌళిగౌడ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలోఉపాధ్యాయులు కందుకూరి నర్సింహమూర్తి, రాచకొండ భాస్కర్, శ్రీదేవి, కోమల పాల్గొన్నారు.



క్రీడాకారులకు బహుతుల అందజేత

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కాటారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీపాద స్మారక జీపీఎల్-1 క్రికెట్ టోర్నమెంట్‌లో విజయం సాధించిన జట్లకు ఆదివారం రాత్రి శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు బహుమతులను అందజేశారు.అనంతరం శ్రీనుబాబు మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఒత్తిడిని తగ్గించే అవకాశం ఉంటుంది కాబట్టి ప్రతిరోజు క్రీడల కోసం సమయం కేటాయిస్తే ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడొద్దని తెలిపారు. కార్యక్రమంలోప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

తాడిచెర్లలో ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో పడి మతి చెందిన చిన్నారులు అరుణ్, కార్తీక్‌ల కుటుంబ సభ్యులను సోమవారం అఖిల భారత యాదవ సంఘం నాయకులు బోయిని రాజయ్యయాదవ్, అబ్బినేని ఐలయ్యయాదవ్, గడ్డం చంద్రయ్యయాదవ్, గడవేని దేవేందర్‌యాదవ్, మొగిలి, రాజ్‌కుమార్ యాదవ్ పరామర్శించారు.దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని చిన్నారుల తల్లిదండ్రులు బొంతల అనూష-రాజులను ఓదార్చారు. చిన్నారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
ములుగు
21 నుంచి 24 వరకు
మేడారం మహాజాతర
మంగళవారం | ఫిబ్రవరి 20, 2024 | www.navatelangana.com



20 ఏండ్ల రాజకీయ జీవితంలో మచ్చ లేని నాయకురాలు మంత్రి సీతక్క

- కొందరు ప్రతిపక్ష నేతలు కావాలని సీతక్కపై అసత్య ప్రచారాలు చేస్తున్నారు
- దమ్ముంటే ఆధారాలతో మాట్లాడాలి
- కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధికార ప్రతినిధి ఎండి అహ్మద్ పాషా



నవతెలంగాణ - ములుగు

ప్రజల కోసం, ప్రజా సేవ కోసం పరితపించే నాయకురాలు సీతక్క అని, గత 20ఏండ్ల రాజకీయ జీవిత చరిత్రలో ఏనాడూ అవినీతి మచ్చ లేదని, కావాలని కొందరు దుండగులు, ప్రతి పక్ష పార్టీ నేతలు అసత్య ప్రచారాలు, ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధికార ప్రతినిధి ఎండి అహ్మద్ పాషా అన్నారు. సోమవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. అక్రమ ఇసుక రవాణా చేస్తూ లారీలు పట్టుబడ్డాయని అభియోగాలు చేస్తున్న ప్రతి పక్ష నేతలు రుజువులుంటే ముందుకు రావాలని అన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా సీతక్కపై, అతని పీఏ సుజిత్ రెడ్డిపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. సీతక్క గత ఇరవై యేండ్ల నుండి ఎటువంటి అవినీతి మచ్చ లేని, ఆదివాసీ అడవి బిడ్డ అని, అలాంటి గిరిజన బిడ్డ మీద కావాలని ఆరోపణలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. ఇప్పటికీ అయిన నిజాలు తెలుసుకుని మాట్లాడాలని అన్నారు.



లక్నవరం పర్యాటక కేంద్రం
సందర్శన నిలిపివేత

- ఎస్ఐ ఎస్కె మస్తాన్

నవతెలంగాణ-గోవిందరావుపేట

భద్రత కారణాల దష్ట్యా నేటి నుండి లక్నవరం పర్యాటక కేంద్రం పర్యాటకుల సందర్శనను నిలిపివేస్తున్నట్లు పస్రా పోలిస్ స్టేషన్ ఎస్ఐ ఎస్కె మస్తాన్ తెలిపారు. సోమవారం స్థానిక పోలిస్ స్టేషన్‌లో ఎస్సై మస్తాన్ మాట్లాడుతూ... మేడారం జాతర సందర్భంగా పోలీసులంతా బందోబస్తులో నిమగ్నమై ఉన్నందున పర్యాటకులకు రక్షణ కల్పించలేని పరిస్థితుల్లో ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలిపారు. నేటి నుండి ఈనెల 25 వ తేదీ వరకు లక్నవరం పర్యాటక కేంద్రానికి పర్యాటకుల సందర్శన అనుమతి ఉండదని, ఈ విషయాన్ని పర్యాటకులు గ్రహించి సహకరించాలని కోరారు. గతంలో జరిగిన కొన్ని సంఘటనల నేపథ్యంలో ఇలాంటి పరిస్థితులు తీసుకోవాల్సి వచ్చిందని అన్నారు. మహా జాతర సందర్భంగా పర్యాటకులు సహకరించి తోడ్పాటు అందించాలని అన్నారు.



గిరిజనులకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

- ఆదివాసీ నవనిర్మాణ సేన వ్యవస్థాపక అధ్యక్షులు కొరస నరసింహమూర్తి

నవతెలంగాణ-వెంకటాపురం

గత కొన్ని సంవత్సరాలుగా మండల పరిధిలోని నాయకుల గూడెం సమీపంలో వెంకటాపురంలోని సర్వే నంబర్54,55, 56లో గత కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్న గిరిజనులకు ఇంటిపట్టాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం ఆదివాసీ నవనిర్మాణ సేన వ్యవస్థాపక అధ్యక్షులు కొరస నరసింహమూర్తి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం లో యూడీసీ సమ్మయ్య కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్న గిరిజనులను అధికారులు ఇబ్బందులకు గురిచేయడం విడ్డురంగా ఉందన్నారు. గిరిజన భూములను కబ్జాలు చేస్తున్న గిరిజనేతరు లకు వత్తాసు పలుకుతూ గిరిజనులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అధికారులు తీరుపై అసహనం వ్యక్తం చేశారు. నాయకుల గూడెం ఆదివాసీల పక్షాన ఏ ఒక్క రాజకీయ పార్టీ నిలడక పోయిన ఆదివాసీ నవనిర్మాణ సేన ఖచ్చితంగా అండగా నిలబడుతుందని అన్నారు. సర్వే నంబర్ 54,55, 56లోని ప్రభుత్వ భూమిని ఎవరు కబ్జా చేయకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులకు ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కుంజ మహేష్, ఉమ్మడి యేసు, రాంబాబు ఆదివాసీలు పాల్గొన్నారు.

మహా జాతర సందర్శకులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి



పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

నవతెలంగాణ - ములుగు

మేడారం జాతరకు వచ్చే సందర్శకులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. సోమవారంమేడారం హరిత హెటల్‌లో అర్‌డబ్ల్యూఎస్, ఎలక్ట్రిసిటీ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ నెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరిగే సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. తాగు నీటి కొరత లేకుండా చూడాలన్నారు. టాయిలెట్స్ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. మరుగుదొడ్లు ఉన్నచోట ప్లాస్టిక్ బకెట్స్‌ను అదనంగా ఏర్పాటు చేయాలన్నారు. పార్కింగ్ ప్రదేశాలు, మరుగుదొడ్లను సూచించేందుకు బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. మంచినీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన ట్యాంక్‌లో వాటర్ నిడుగా ఉండేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.

విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరిష్, అదనపు కలెక్టరు శ్రీజ, ఆర్‌డీఓ సత్యపాల్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్, ఎలక్ట్రిసిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





వనదేవతలను దర్శించుకున్న రాష్ట్ర డీజీపీ రవి గుప్తా

- నోడల్ అధికారులతో ప్రత్యేక సమావేశం
- జాతర నిర్వహణపై సూచనలు



నవతెలంగాణ - ములుగు

తెలంగాణ రాష్ట్ర డీజీపీ రవి గుప్తా సోమవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను సందర్శించి వనదేవతలకు మొక్కులు చెల్లించారు. గద్దెల ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం నోడల్ అధికారుల సమావేశంలో జాతర సందర్భంగా డీజీపీ ప్రసంగించారు. ఆసియా ఖండంలోనే అతి పెద్ద ఆదివాసీ జాతర సమ్మక్క సారలమ్మ జాతర అని, రెండు కోట్లకు పైగా సందర్శకులు వచ్చే అవ కాశం ఉన్నందున రాబోవు నాలుగు రోజులు జాతర నిర్వహణలో చాలా ముఖ్యమని అన్నారు. సిబ్బందికి డ్యూటీ పాయింట్ల వద్ద సరైన అవగాహన కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిర్వహణ జాతర నిర్వహణలో ప్రథమ స్థానం కలిగి ఉంటుందని దానికి అనుగుణంగా సిబ్బందిని కేటాయించి ఎక్కడ కూడా సందర్శకులకు ఇబ్బందులు కలగకుండా కిందిస్థాయి సిబ్బందికి పై అధికారులు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు డీజీపీ ఇంటెలిజెన్స్ శివధర్‌రెడ్డి, వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి, ములుగు జిల్లా ఎస్పీ శబరీష్, ఆదిలాబాద్ ఎస్పి గౌస్ ఆలం, రూపేష్, ఇతర నోడల్ అధికారులు పాల్గొన్నారు.

మేడారం జాతరకోసం పోలీసుల ప్రత్యేక మొబైల్ ఆప్

నవతెలంగాణ - ములుగు

ఈ నెల 21న ప్రారంభం కానున్న తెలంగాణ కుంభమేళా మేడారం జాతరకు ములుగు పోలిస్ డిపార్ట్‌మెంట్ సందర్శకుల భద్రత, సౌలభ్యం కోసం విస్తత ఏర్పాట్లు చేశారు. జాతరకు వచ్చే సందర్శకులకు సౌకర్యార్థం ప్రత్యేక మొబైల్ ఆప్‌ను రూపొందించారు. తద్వారా మేడారం వచ్చే వారికి తెలియాల్సిన వివరాలు, ప్రయాణం, సూచనలు వంటి అంశాలు ఉంచారు. అందరికి అర్థం అయ్యే విధంగా ఈ ఆప్ తెలుగు, ఇంగ్లీష్ బాషలలో సమాచారం అందుబాటులో ఉంటుంది. ఈ ఆప్ లోని అంశాలు మేడారం జాతర విశిష్టత, చరిత్ర, జాతర కార్యక్రమ సరళి, తేదీలు, రోజువారీ కార్యక్రమాల వివరాలతో పాటు, జాతర జరిగే 4రోజులలో రద్దీ ఉంటుంది. ఈ దృష్ట్యా ప్రయాణికులకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండడానికి స్వంత, ప్రైవేట్ వాహనాలకు, ఆర్టీసీ బస్సులకు వేరు వేరు మార్గాలు ఉన్నాయి. రావడానికి, తిరిగి వెళ్ళడానికి వేరు వేరు మార్గాలను ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి వచ్చేవారు ఏ ఏ మార్గాల ద్వారా రావచ్చు, ఎక్కడి నుండి ఎంత దూరం ఎక్కడెక్కడ దారి మళ్లింపులు ఉంటాయనే సమాచారం ఈ ఆప్‌లో ఉంటాయి. పార్కింగ్ స్థలాల అందుబాటు వివరాలు ఉంటాయి. పాటించాల్సిన సూచనలను, మ్యాప్ ద్వారా మేడారం చేరుకోవడానికిఅన్ని వివరాలు ఈ ఆప్‌లో పొందుపర్చారు. మేడారం చుట్టుపక్కల ఉన్న 30కి పైగా పార్కింగ్ స్థలాలను జియో ట్యాగింగ్ చేసి గూగుల్ మ్యాప్ ద్వారా చేరుకునేలా పలు అంశాలు ఆప్‌లో ఉంచారు. జాతర ప్రదేశాలైన జంపన్న వాగు, ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం, గద్దెల దర్శనం క్యూ లైన్లు వివరాలు పొందుపర్చారు. అలాగే తప్పి పోయే వారి సహా యార్థం ఈ సారి ప్రత్యేకంగా సహాయ, సమాచార కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇటువంటి వారి ఫోటోలు, వివరాలు తెలపడానికి అతిపెద్ద తెరలను అందరికి కనబడే విధంగా పలు ప్రదేశాలలో ఏర్పరిచి ప్రత్యేక సాఫ్ట్వేర్ ద్వారా పర్యవేక్షించను న్నారు.

తప్పి పోయినవారు కనిపించినా ఈ ఆప్ ద్వారా ఫోటో, వారి ప్రదేశం వివరాలతో సమాచారం అందించవచ్చు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వాటిని కూడా పోలీసువారికి ఈ ఆప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. ఇంటర్నెట్ సదుపాయం లేకున్నా వీలైనంత ఎక్కువ సమా చారాన్ని చూడగలిగేలా ఆప్‌ను రూపొందించారు. గూగుల్ ప్లే స్టోర్ ద్వారా Guide to Medaram by MulugPolice అని టైపు చేసి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.



అసత్య ఆరోపణలు
సమంజసం కాదు

- మహిళ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కళ్యాణి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మంత్రి సీతక్క పై ప్రతిపక్ష నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలు సమంజసం కాదని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా కాంగ్రెస్ కమిటీ సమావేశంలో రేగ కళ్యాణి హాజరై మాట్లాడారు. సీతక్కని విమర్శించే స్థాయి, అర్హత ఎవరికి లేదని, గత ఇరవై యేండ్ల రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి మచ్చ లేని నాయకురాలు సీతక్క అని అన్నారు. ప్రజా సేవ తప్ప మరొకటి తెలియని నిస్వార్థ నాయకురాలు సీతక్క పై కావాలని కొందరు ప్రతి పక్ష నేతలు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారనీ,సీతక్క పేరుని, కీర్తిని కించపరచడానికి కొందరు దుండగులు అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. అసత్య ఆరోపణలు చేయడం కాదు దమ్ముంటే ఆధారాలతో రండి చర్చకు మేము సిద్ధం మీరు సిద్ధం అయితే రండి అని సవాలు విసిరారు. అక్రమ ఇసుక రవాణా చేస్తూ లారీలు పట్టుబడ్డాయని అభియోగాలు చేస్తున్న ప్రతి పక్ష నేతలు రుజువులు ఉంటే ముందుకు రావాలని అంటున్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా సీతక్క పై పీఏ సుజిత్ రెడ్డిపై ఆరోపణలు చేయడం నిజంగా దుర్మార్గం అని అన్నారు. అవినీతి మచ్చ లేని, ఆదివాసీ అడవి బిడ్డ అని, అలాంటి గిరిజన బిడ్డ మీద కావాలని ఆరోపణలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తాం అని, ఇప్పటికైన నిజాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేబోయిన సజన, మండల మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చొప్పదండి వసంత, పులుసం లక్ష్మి, భవాని తదితర నాయకురాలు హాజరయ్యారు.

తెలంగాణ కుంభమేళా.. రేపటి నుంచే మేడారం మహా జాతర







- 21న సారలమ్మ, గోవిందరాజుల రాకతో మొదలు
- 24న వన ప్రవేశంతో జాతర ముగింపు..



నవతెలంగాణ -తాడ్వాయి

దట్టమైన అడవుల్లో, కొండ కోనల మధ్య జరిగే జాతర అది.. దాదాపు 900 ఏళ్ల చరిత్ర కలిగిన ఉత్సవం అది.. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ అది.. మొత్తంగా చెప్పాలంటే 'తెలంగాణ కుంభమేళా' అది.. గిరిజన సంప్రదాయాన్ని కళ్లకు కట్టే ఆ పండుగే.. "సమ్మక్క-సారలమ్మ జాతర". మేడారంలో జరిగే ఈ మహా జాతర రేపటి నుంచే ప్రారంభం కానుంది. తెలంగాణలోని ములుగు జిల్లా కేంద్రం నుండి 44 కిలోమీటర్ల దూరంలో తాడ్వాయి మండలంలో జరగనున్న ఈ కుంభమేళాకు తరలి వచ్చేందుకు భక్తజనం సిద్ధమైంది. ఇప్పటికే సమ్మక్క, సారలమ్మ దీక్ష తీసుకున్న భక్తులు మేడారానికి చేరుతుండగా.. ఆ ప్రాంగణమంతా భక్త కోలాహలం నెలకొంది. అటు.. పెళ్లి కొడుకు పగిడిద్దరాజును సమీప బర్లగుట్టపై నుంచి సోమవారం ఉదయం గుడికి తరలించారు. పగిడిద్ద రాజు ఆభరణాలను శుద్ధి చేసి పూజలు చేశారు. అక్కడి నుంచి తొట్టివాగు వద్ద ఉన్న గద్దెల వద్దకు పగిడిద్దరాజును తీసుకెళ్లి గద్దెలపై నిలిపి సాయంత్రం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పగిడిద్ద రాజు పడగలతో డోలీల చప్పుల్లతో కాలి నడకన మేడారానికి బయలుదేరారు. రేపు(21న) సారలమ్మ, గోవిందరాజుల రాకతో మొదలు కానున్న జాతర 24న వన ప్రవేశంతో ముగియనుంది. రేపు సారలమ్మ, పగిదిద్దరాజు, గోవింద రాజులు గద్దెలకు చేరుకుంటారు. ఎల్లుండి (21న) సమ్మక్క గద్దె మీదకు చేరుతుంది. 23న భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. ఫిబ్రవరి 24న దేవతల వన ప్రవేశం ఉంటుంది.



6
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్-జనగామ
మంగళవారం | ఫిబ్రవరి 20, 2024 | www.navatelangana.com

ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-జనగామ

ఆర్టీసీ అద్దెబస్సు డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి హైర్ బస్సు డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును సమాచార నిమిత్తం కలెక్టరేట్ ఏవో రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ ఈనెల 20 లోపు యాజమాన్యం వేతనాలు పెంచకుంటే సమ్మె చేయక తప్పదు అని హెచ్చరించారు. ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఇప్పటికే అద్దె బస్సు ఓనర్లకు ఆర్టీసీ డిపో మేనేజర్‌కు అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చామని,12రోజులు గడిచిన వారి నుండి ఎలాంటి స్పందన రాలేదన్నారు. సమ్మె నోటీసు ద్వారా తెలియజేసిన డిమాండ్లను ఈనెల 20వ తేదీలోపు సంబంధిత యాజమాన్యం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 21 నుండి సమ్మె నిర్వహిస్తామని తెలిపారు. ఆర్టీసీ అద్దెబస్సు డ్రైవర్ల పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు ప్రయాణికులు అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైర్ విత్ బస్సు డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ జనగామ జిల్లా యూనియన్ అధ్యక్షులు భువనగిరి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి మడికంటి రాజు, నాయకులు దామెర వెంకటేశ్వర్లు, సిహెచ్ కొమురయ్య, ఏ.దయాకర్ రెడ్డి, చెవుల భాస్కర్, గోల్కొండ పరశురాములు, జి.సతీష్, సిహెచ్.భాస్కర్, బాల్నే రమేష్, వి.సురేష్, హరీష్, మహేందర్, చిరంజీవి, రంజిత్, రాజు, వీరేశం, దయాకర్, రవి, రఘు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన సోనీ గౌడ్

నవతెలంగాణ-బచ్చన్నపేట



ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికై శభాష్ అనిపించు కున్నారు గ్రామానికి చెందిన కందుకూరి బుచ్చమ్మ-శంకరయ్య దంపతుల చిన్న కుమార్తె సోనీ గౌడ్. నిరుపేద కుటుంబంలో పుట్టి ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు తన సొంత గ్రామమైన కొన్నె ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నారు. పైచదువుల కోసం జిల్లా కేంద్రమైన జనగామలో ఇంటర్మీడియట్, డిగ్రీ, బీఈడీ, పూర్తి చేశారు. అనంతరం పై చదువుల కోసం వరంగల్ జిల్లా కేంద్రంలోని హనంకొండలో ఓ ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ జీనియస్ (సీఈఓ రాము)ఎస్ఐ, కోచింగ్ సెంటర్లో 2022, 2023 సంవత్సరంలో కోచింగ్ తీసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగం కోసం కష్టపడి చదివారు. పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారు. అనంతరం సివిల్ఎస్సై సాధించారు.ఆరెండిటిలో ఎస్సై పోస్టు ఎంచుకున్నారు. ఇటీవల ప్రకటించిన గ్రూప్-4 ఫలితాల్లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ప్రస్తుతం సివిల్ పోలీసు సబ్ ఇన్స్పెక్టర్‌గా హైదరాబాదులోని రాజేంద్రనగర్ శిక్షణలో ఉన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రస్తుత ములుగు జిల్లాలోని మేడారం సమ్మక్క, సారక్క జాతరలో డ్యూటీ చేస్తున్నట్లు తెలిపారు. మూడు, ఉద్యోగాలు సాధించిన కందుకూరి సోనీ గౌడ్‌ను ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు, గీత కార్మిక నాయకులు, పలువురు గ్రామస్తులు అభినందించారు.

ఎంపీపీకి శుభాకాంక్షలు తెలిపిన పంచాయతీ కార్యదర్శులు

నవతెలంగాణ-గార్ల

మండల పరిషత్ అధ్యక్షులుగా ఇటీవల నూతనంగా ఎన్నికైన ఎంపీపీ బట్టు నాగరాజును పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సోమవారం ఎంపీపీ చాంబరులో కలిసి స్వీట్లు తినిపించి, శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని అన్ని పంచాయతీల అభివృద్ధికి మండల పరిషత్ తరపున సహాయ సహకారాలు అందించాలని కోరారు. మండల అభివృద్ధిలో తాము కూడా శక్తి వంచన లేకుండా భాగస్వాములవుతామని పంచాయతీ కార్యదర్శులు చెప్పారు. ఎంపిపిని కలిసిన వారిలో పంచాయతీ కార్యదర్శుల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కిషన్ నాయక్, రామకృష్ణ, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, క్రాంతి కుమార్, కుమార్, రమేష్, కిరణ్, నరసింహారావు, వెంకటేష్, అనిల్, సురేందర్, రాజేందర్, మహేష్, లలిత, సరస్వతి, సరిత, అభిలాష్, మంగిలాల్ ఉన్నారు.

ఐహెచ్ఎల్ పూర్తి చేసుకున్న లబ్దిదారుల పరిశీలన

- ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ రూపేష్ కుమార్


నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని బడి తండా గ్రామంలో ఐహెచ్ఎల్ పూర్తి చేసుకున్న లబ్దిదారుల ఇళ్ల ను పరిశీలించినట్లు ఎంపీడీవో కార్యాలయ ఆఫీసు సూపరింటెండెంట్ రూపేష్ కుమార్ తెలిపారు.బడతండ గ్రామంలో సోమవారం ఆ పంచాయతీ కార్యదర్శి గణేష్‌తో కలిసి ఆన్‌లైన్ యాప్‌లో ఆ గ్రామ ఐహెచ్ఎల్ జాబితాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఐహెచ్ఎల్ పనులు గతంలో మొదలుపెట్టి కొన్ని రోజుల వరకు పూర్తి చేసుకోకుండా కొంతమంది ఉన్నారని అన్నారు. అందులో కొంతమంది పూర్తి చేసుకుని గతంలోని వారికి రావాల్సిన బిల్లులు ప్రభుత్వం అందించిన ప్రోత్సాహక డబ్బులను తీసుకున్నారని, కానీ కొంతమంది పూర్తి చేసుకోక పని పెండింగ్‌లో ఉండి ఇప్పటి వరకు వారికి రావాల్సిన డబ్బులు రాలేకపోయాయని అన్నారు. అటువంటి వారు ఇప్పుడు పూర్తి చేసుకున్న వారి పేరు జాబితాను ఆన్లైన్ యాప్‌లో చూపిస్తుందన్నారు. వాటిని మాత్రమే వారి సొంత ఇంటికి వెళ్లి నిర్మించుకున్న స్థలం వద్దనే ఆన్లైన్ యాప్‌లో వారి ఆధార్ కార్డు బ్యాంకు ఎకౌంటు జాబ్ కార్డు నెంబర్, వాటికి సంబంధించిన నెంబర్లను ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేస్తున్నామని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో అధికారులు పరిశీలిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గణేష్, లబ్దిదారులు పాల్గొన్నారు

మృతి చెందిన కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని వావిలాల గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోగుల అశోక్ తల్లి గోగుల వీరమ్మ ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్ని మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడల్ల యాదవ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె మృతి చెందడం ఎంతో బాధాకరమని అన్నారు. మృతి చెందిన కుటుంబానికి ప్రతీ ఒక్కరు అండగా ఉండాలని కోరారు. ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు కుమ్మరి కుంట్ల మొనేందర్, నలమాస తోతాద్రి, నలమాస బిక్షపతి, గొల్లపల్లి సతీష్, జాటోతు వీరన్న, సుందర్, వెంకటరెడ్డి, బీచ్యా తదితరులు పాల్గొన్నారు.

లేని రోగాన్ని ఉన్నట్లుగా నిర్ధారించిన ప్రభుత్వ పరిశోధన కేంద్రం

- అనారోగ్యం పాలైన వృద్ధుడు
- వైద్యులపై చర్య తీసుకోవాలి బాధితుని కుమారుడు

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన మొలుగూరి వీర సోమయ్య అనే వృద్ధుడికి దగ్గు, జ్వరం రావడంతో పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాడు. దీంతో ప్రభుత్వ వైద్యులు జనగామ జిల్లా కేంద్రంలోని పరిశోధన కేంద్రం (ల్యాబ్)కు వెళ్లి పరీక్షలు చేసుకోమని చెప్పారు. దీంతో బాధితుడు వీర సోమయ్య జనగామలోని ప్రభుత్వ ల్యాబ్‌కి వెళ్లి పరీక్షలు చేయించుకున్నారు.అందులో తనకు టీబీవ్యాధి సోకినట్లు నిర్ధారించారని పాలకుర్తిలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు అతనికి (టీబీ)కి మందులు వాడమని సూచించారు. మందులను వారం రోజుల పాటు వాడగా ఆరోగ్యం మరింత క్షీణించి కనీసం ఊపిరి తీసుకునే పరిస్థితి కూడా లేకుండా పోయింది. వెంటనే వీర సోమయ్య కుటుంబ సభ్యులు హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు అన్ని రకాల పరీక్షలు నిర్వహించిన అనంతరం వీర సోమయ్యకు టిబి వ్యాధి లేదని ఈ మందులు వాడటం వల్లనే మరింత ఆరోగ్యం క్షీణించినట్లు అక్కడి వైద్యులు తెలిపారు. దీంతో బాధితుని కుమారుడు మొలుగూరి యాకయ్య సంబంధిత అధికారులను తన తండ్రిని ఎందుకిలా చేశారని ఆసుపత్రికి వెళ్లి వైద్యులను ప్రశ్నిస్తే సరియైన సమాధానాలు చెప్పకుండా దాటవేస్తున్నారని మొలుగురు యాకయ్య ఆరోపించారు. తన తండ్రికి లేని రోగం ఉన్నట్టుగా నిర్ధారించిన ల్యాబ్ పైన, లేని రోగానికి మందులు ఇచ్చిన సంబంధిత డాక్టర్లపైన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయనున్నట్లు యాకయ్య తెలిపారు. తన తండ్రి ప్రస్తుతం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు యాకయ్య తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రభుత్వవైద్యాధికారుల తీరును ఉన్నతాధికారులకు తెలియజేసి న్యాయపోరాటం చేయనున్నట్లు బాధితుని కుమారుడు తెలిపారు.

అయోధ్యపురంలో బయటపడ్డ నంది విగ్రహం

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని అయోధ్యపురం గ్రామంలో కొన్ని వందల ఏండ్ల నాటి కాకతీయుల కాలం నాటి 13వ శతాబ్దానికి చెందిన శివాలయం శిథిలావస్థలో ఉంది. అట్టి శివాలయ ప్రాంతంలో గ్రామస్తులంతా సోమవారం పరిసరాలను పరిశుభ్రం చేస్తుండగా నంది విగ్రహం బయటపడింది. దీంతో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహబూబాబాద్ దేవాదాయ శాఖ నందనం కవితకు సమాచారం ఇవ్వడంతో ప్రాంతాన్ని సందర్శించారు. పురాతన దేవాలయాన్ని దేవాదాయశాఖ ఫ్లోర్ రిజిస్ట్రేషన్ చేయాలని గ్రామస్తులు కోరగా ఇన్స్పెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, కంకటి ఉప్పలయ్య, గాదె అగారెడ్డి, బోల్లం సాంబమూర్తి, మాజీ సర్పంచ్ తులసీరామ్ నాయక్, కంకటి ముక్తీశ్వర్ గౌడ్, గ్రామ ప్రత్యేక అధికారి పొగాకు వెంకటేశ్వర్లు, కుడికల గోపాల్, భీమగని యాదగిరి, కోల శ్రీధర్‌లు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

తెలంగాణలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో త్రిమెన్ కమిటీ ద్వారా ఎన్నికై గత 10 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న 1654 మంది గెస్టు లెక్చరర్లను హైకోర్టు జీవో నంబర్ 28131/2023 ఉత్తర్వుల ప్రకారం ఎంటీఎస్ (మినిమమ్ టైం స్కేల్) ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు గెస్టు లెక్చరర్స్ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో 10 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 21మంది పని చేస్తున్నామని, గత 10 సంవత్సరాల నుంచి ఇంటర్ విద్య వ్యవస్థలో సమర్ధవంతంగా పనిచేస్తు ప్రభుత్వ కళాశాలల బలోపేతానికి విద్యార్థుల సంఖ్య పెంచుతూ రికార్డ్ స్థాయిలో ఇంటర్ రిజల్ట్స్ తెప్పించడంలో గెస్టు లెక్చరర్స్ కృషి చేశారని అన్నారు. గతప్రభుత్వం గెస్ట్ లెక్చరర్స్‌పై వివక్ష పూరితంగా వ్యవహరించిందని, ప్రస్తుత ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించి హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ప్రకారం ఎంటీఎస్‌గా మార్చాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులు యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-గార్ల

పోటీ పరీక్షలలో పాల్గొనే విద్యార్థుల కోసం సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా సీనియర్ ఫ్యాకల్టీ భూక్య వల్లినాయక్ ఉచిత కోచింగ్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చారని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై ఎన్. జీనత్ కుమార్ సూచించారు. ఆన్‌లైన్ అకాడమీ కోచింగ్‌కు సంబంధించిన ఉచిత యాప్‌ను స్థానిక పోలీస్ స్టేషనులో సోమవారం ప్రారంభించి మాట్లాడారు. తెలుగు రాష్ట్రాలలో ఉన్న పేద విద్యార్థులకు ఉచితంగా సేవాలాల్ ఆన్‌లైన్ అకాడమీ అనే యాప్ ద్వారా గ్రూప్ 1,2,3,4, ఎస్ఐ, కానిస్టేబుల్ ఆర్ఆర్‌బికి సంబంధించిన ప్రతి సబ్జెక్టుకు సంబంధించిన టీచింగ్ వీడియోలు ఈ యాప్‌లో రెండు సంవత్సరాలు ఉచితంగా అందుబాటులో ఉంటాయని, వల్లి నాయక్‌ను అభినందించారు. ఈ యాప్‌ని ప్రతి ఒక్కరూ గూగుల్ ప్లే స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యాప్‌ను ఆవిష్కరించిన వారిలో ముల్కనూరు ఎంపిటీసీ మాళోత్ వెంకట్ లాల్, మాజీ ఉప సర్పంచ్ మల్లి బాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ యాకుబ్ పాషా, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్య రామ్ సింగ్ నాయక్, మండల నాయకులు అజ్మీర కిషోర్, ప్రశాంత్, మధు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జన్వాడ ఘటనకు నిరసనగా శాంతి ర్యాలీ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

హైదరాబాద్ శివారు శంకరపల్లి మండలం జన్వాడలోని ఓచర్చిపై జరిగిన దాడిని నిరసిస్తూ సోమవారం నియోజకవర్గ పరిధిలోని శివునిపల్లి అంబేద్కర్ విగ్రహం నుంచి ఘనపూర్ బస్టాండు అంబేద్కర్ విగ్రహం వరకు ఏడు మండలాల పరిధిలోని పాస్టర్లు, క్రైస్తవ సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ జన్వాడలో జరిగిన ఘటన చాలా విచారకరమన్నారు. అక్కడి చర్చి సంఘం సభ్యులు శాంతియుతంగా భక్తితో ప్రార్థనలు నిర్వహించుకుంటుంటే, కొందరు అసాంఘిక శక్తులు వెళ్లి వారిపై అమానుషంగా దాడిని ఖండిస్తున్నామని, దాడి చేయడం రాజ్యాంగ విరుద్ధమని, కారకులను చట్టరీత్యా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా మతస్వేచ్చను అనుభవిస్తుంటే, మాపై దాడి చేయడం తగదన్నారు. శాంతియుత ర్యాలీకి మద్దతుగా బీఎస్పీ జిల్లా ఇంచార్జీ తాళ్లపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ జన్వాడ ఘటన చీకటి దినంగా భావిస్తున్నామని, క్రైస్తవులపై జరిగిన దాడికి సంఘీభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో అన్ని మండలాల క్రిస్టియన్ ఫెలోషిప్ మండల అధ్యక్షుడు జాన్ బన్నీ, తాళ్లపల్లి కోర్నేలు, కుమార్, సీమోన్, జయరాజ్, మోషే, కాలేబు, నియోజకవర్గ పరిధి మండలాల పాస్టర్లు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు కంటాయపాలెం విద్యార్థులు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

భౌతిక, జీవశాస్త్రం టీచర్స్ ఫోరం సంయుక్తంగా నిర్వహించిన మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలలో జిల్లా పరిషత్ పాఠశాల కంటయపాలెం విద్యార్థులు జి.సుప్రియ, ఎండి.రషీద్ మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు దక్కించుకొని జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తండా ప్రభాకర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఈ పోటీలు ఉపయోగపడతాయని, ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్దన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్-భూపాలపల్లి
మంగళవారం | ఫిబ్రవరి 20, 2024 | www.navatelangana.com



నారాయణపురంలో రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-బచ్చన్నపేట

అప్పుల బాధలతో వ్యవసాయ భావివద్ద రైతు పరదే సాయి మల్లయ్య (42) చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని నారాయణపురం గ్రామం శివారులో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సాయి మల్లయ్య రైతు యాసంగిలో 4 ఎకరాలు వరి పొలం సేద్యం చేశాడన్నారు. ఇటీవల భూగర్భజాలాలు అడుగంటడంతో ఎకరం పొలం నీరందక ఎండిపోయిందని, మరోవైపు నీటి కోసం వేసిన బోర్లవల్ల అప్పులు కావడంతో మనస్థాపం చెంది వ్యవసాయ బావి వద్దనే వేపచెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. జరిగిన సంఘటనపై స్థానిక ఎస్సై సతీష్ కుమార్ క్షేత్రస్థాయి విచారణ జరపగా రైతు నారాయణపురం కాగా శివారు బోందుగుల రాజపేట మండల పరిధిలోకి రావడంతో పోస్టుమార్టం కోసం రాజపేట ఎస్సై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య సరిత ఇద్దరు కూతుర్లు ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతి చెందిన రైతు కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని రైతులు కోరారు.



కాటారంలో వింత ఘటన

రేగు చెట్టుకు పారుతున్న కల్లు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాటారం మండలంలో వింత సంఘటన చోటు చేసుకుంది. రేగుచెట్టు నుంచి తెల్లకల్లు పారుతుండటంతో గ్రామస్తులు ఈ ఘటనను చూసేందుకు పెద్దఎత్తున తరలివస్తున్నారు. ఈ కల్లు అచ్చం తాటి కల్లులాగే ఉందని స్థానికులు చెబుతున్నారు. రేగు చెట్టును మహమ్మద్ సలీమ్ మూడేళ్ల క్రితం పెట్టారు. అయితే గత ఐదు రోజులుగా చెట్టునుంచి నీరులా ఊబికి పడటంతో దానికి బాటిల్ కట్టడంతో రోజుకు లీటర్ వరకు కళ్ల పారుతున్నట్టుగా ఇది అచ్చం తాటి కల్లులా ఉంటుందని చెబుతున్నారు.



నర్సరీ మొక్కలను వందశాతం బతికించాలి

నవతెలంగాణ-గణపురం

మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న నర్సరీల్లో మొక్కలను వందశాతం బతికించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో భాస్కర్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి ఒక నర్సరీ ఏర్పాటు చేశామని, ఇందులో ప్రతి మొక్క బతికేలా చూడాలన్నారు. ఉదయం, సాయంత్రం నీటిని పట్టడం వల్ల మొక్క ఎదుగుతుందన్నారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ బావుల వద్ద కాపర్ వైర్ల చోరీ

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని పోచన్నపేట గ్రామంలో ఆదివారం రాత్రి వేళ వ్యవసాయ బోరు బావుల వద్ద 20 మంది రైతులకు చెందిన కాపర్ కేబుల్ వైరులను గుర్తు తెలియని దొంగలు చోరీలు చేశారు. సోమవారం రోజు వారీ లాగానే వ్యవ సాయ బావుల వద్దకు ఉదయం వేళలో వెళ్లిన రైతులు తమ బోరు బావులు నడవక పోయేసరికి చూడగా కేబుల్ వైర్లు కట్ చేసి గుర్తుతెలియని దొంగలు అపహరించినట్లు బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు రోజుల క్రితం మరోచోట ఇదే గ్రామంలో అపహరించినట్లు, తిరిగి అదే విధంగా మళ్లీ చోరీలు జరిగాయని రైతులు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. ఇప్పటికైనా స్థానిక పోలీసులు వరుస చోరీలకు పాల్పడుతున్న దొంగలను అదుపులోకి తీసుకోవాలని బాధిత రైతులు శ్రీనివాసరెడ్డి, గోపాల్ రెడ్డి, బాలయ్య, స్వామి, పలువురు రైతులు కోరుతున్నారు.

బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం : కలెక్టర్

నవతెలంగాణ-బచ్చన్నపేట

చిన్నరాంచర్ల గ్రామానికి సంబంధించిన సర్వే నెంబర్ 340, 342 తమ్మడపల్లికి చెందిన కొంతమంది భూకబ్జాదారులు అక్రమంగా, అన్యాయంగా దళితుల భూమిని కబ్జా చేయడం జరిగింది. ప్రజావాణిలో గౌరవ జనగామ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ స్పందించి మీకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

నవతెలంగాణ-భూపాలపల్లి



రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, పెండింగ్ ఓటరు దరఖాస్తులు పరిశీలన తదితర అంశాలపై సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ ఓటర్ల నమోదుకు జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ ఓటరు జాబితా రూపొందించామని, అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా నూతనంగా నమోదైన ఓటర్ల జాబితా వివరాలను మరోసారి ధ్రువీకరించుకోవాలని ఆయన సూచించారు. పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించడం జరిగిందని ఓటరు జాబితాలో వచ్చే మార్పులపై ఎప్పటి కప్పుడు స్థానిక రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పెద్ద ఎత్తున స్వీప్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, జెడ్పీసీఈవో విజయలక్ష్మి, ఎలక్షన్ డీటీ అబ్బాస్ పాల్గొన్నారు.

మేడారం జాతర కోసం సర్వం సిద్ధం

నవతెలంగాణ చిట్యాల

ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతరగా పిలవబడే మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సర్వం సిద్ధం చేసిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశి కష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మధు వంశీకష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంతో వైభవంగా నిర్వహించే మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను జయప్రదం చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ యంత్రాంగాన్ని సిద్ధం చేసి జాతరకు వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్రవ్యాప్తంగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారని అన్నారు. జాతరలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ యంత్రాంగాన్ని సిద్ధం చేసి సౌకర్యాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలోని పూరేడు గుట్ట మినీ జాతర ఏర్పాటు కోసం భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు 32లక్షల రూపాయల నిధులు కేటాయించి జాతరలో అనేక అభివద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. మేడారం జాతర కోసం చిట్యాల మండల కేంద్రం నుండి ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసిందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఉందని, దీనిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్ మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ జిల్లా నాయకులు చిలుకల రాజకోమురు, ఎండి రాజ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



కాళేశ్వరం నూతన ఎస్సైగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఎస్సై భవానీసేనాను సోమ వారం కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మా నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బందల సత్తెమ్మ, మైనార్టీ జిల్లా కార్యదర్శి జానీ, సీనియర్ నాయకులు మాచర్ల సారయ్య, లేతకారి రాజబాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కవిత పాల్గొన్నారు.



ఎంపీడీవోకు ఐకేపీ ఏపీఎం సన్మానం

గణపురం : నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో భాస్కర్‌ను సోమవారం ఐకేపీ ఏపీఎం హిమాం ఆధ్వర్యంలో సన్మానించారు. ఐకేపీ సీసీలు బాబా, శకుంతల, కంప్యూటర్ ఆపరేటర్ రాజు, అకౌంటెంట్ ప్రతిభ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.



జేఈఈ పరీక్షలో సంపత్‌కు ఉత్తమ ర్యాంకు

నవతెలంగాణ-మహాముత్తారం

దొబ్బలపాడు ప్రభుత్వ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థి ఎడ్ల సంపత్ జేఈఈ మెయిన్స్ 2024 జనవరిలో జరిగిన పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించారు. జేఈఈ మెయిన్స్ 2024 లో ఉత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థికి ప్రిన్సిపాల్ ఎ. రాజు, అధ్యాపక బందం శాలువాతో సత్కరించి అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
మంగళవారం | ఫిబ్రవరి 20, 2024 | www.navatelangana.com

పరకాల అభివృద్ధికే కాంగ్రెస్‌లో చేరా



నవతెలంగాణ-పరకాల

పరకాల అభివృద్ధి కొరకే కాంగ్రెస్ పార్టీలో చేరానని మాజీ ఎమ్మెల్యే మొలు గూరి బిక్షపతి అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విలేక రుల సమావేశం ఏర్పాటు చేయగా కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే మొలు గూరి బిక్షపతి మాట్లాడుతూ పదవుల కోసం, దోచుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ లో చేరలేదని కేవలం గత పాలకుల దోపిడీ వలన పరకాల అభివద్ధి కుంటుపడిం దని కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పరకాల అభివద్ధి జరుగుతుందనే ఏకైక లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీలో చేరా నని, కాంగ్రెస్ పార్టీతోనే పేదల అభివద్ధి జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గంలోని ప్రతి పేదవాళ్లు అభివృద్ధి చెందేలా ప్రత్యేక చొరవ తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజారి సాంబయ్య, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, రామ్మూర్తి, రూప చందర్, రాజిరెడ్డి, చంద్రమౌళి, నాగరాజు, పల్లబోయిన శ్రీనివాస్, ఒంటేరు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

బీట్ బజార్‌లో గోల్‌మాల్

బ్లాక్ మార్కెట్‌ను తలపించేలా అమ్మకాలు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ బీట్ బజార్ లో అమ్మకాలు బ్లాక్ మార్కెట్ ను తలపించే లా ఉన్నాయని పలువురు చర్చించు కుంటున్నారు. కొబ్బరి,బెల్లం ఆలు గడ్డలు, ఉల్లిగడ్డలు, అల్లం, ఎల్లిగడ్డలు తో పాటు ఇరాన్ హార్డ్ వేర్,పెయింట్స్, వంటి ఇతరత్రా దుకా ణాలు ఉండడంతో ఉమ్మడి వరంగల్ జిల్లా తో పాటు కరింనగర్, ఆదిలాబాద్, మహారాష్ట్ర ఛత్తీస్ గడ్ వంటి పలు రాష్ట్రాల కు ఇక్కడ నుండే సరకులు వెళ్లడం గమనర్హం. కొబ్బరి కాయలు, బెల్లం లారీలు లోడ్లు దిగుమతి ట్రాఫిక్ అంతరాయం కల గకుండా సరుకులను దిగుమతి చేసుకోవాలని ఉన్నప్పటికీ అలాంటి ని బంధనలు ఏమి పాటించ కుండానే లారిల నుండి సరుకులను దిగుమ తి చేసుకుంటున్నప్పటికి సంబంధిత అధికారులు మాత్రం చూసి చూడ నట్లు ఉంటున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఉదయం 10 గంటల నుండి సుమారు రాత్రి 9గంటల వరకు కొనుగోలు చేయడానికి చాలా మంది వినియోగ దారులు రావడం వల్ల బీట్ బజార్ లో రద్దీ ఎక్కువగా ఉండడంతో కాలినడక వెళ్ళాలన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవా ల్సి న పరిస్థితి నెలకొని ఉంది.రాత్రి వేళల్లో నుండి ఉదయం 10 గంటల లోపు లారీల నుండి సరుకులను దిగుమతి చేసుకోవాలి.కానీ అలా జరగక, ఒకవైపు లారీలను రోడ్డుమీదనే పెట్టి పగలు వేళల్లో కూడా ఎలాంటి సమయం పాటించ కుండా మిని లారీలు, ఆటోల లో దిగుమతి చేయడం వల్ల ట్రాఫిక్ అంతరాయం కలిగిన కూడా కనీసం సంబంధించిన ట్రాఫిక్ అధికారులు కనీసం కన్నెత్తి కూడా చూడని దుస్థితి నెలకొని ఉంది. సాధారణ రోజులలో కంటే మేడారం జాతరను పురస్కరించుకొని బెల్లమును కొనుటకు చాలామంది బీట్ బజార్ కు రావడంతో ఎక్కడ చూసినా బీట్ బజారు వినియోగదారులు ఏ దుకా ణంలో కూడా చిక్కిరిసి పోతున్నారు.ఇది ఇలా ఉంటే మేడారం జాతరకు బెల్లం (బంగా రం) సమర్పించే క్రమంలో ఆన్లైన్లో నమోదు చేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ వరంగల్ బీట్‌బజార్ లో మాత్రం ఎలాంటి ఆన్లైన్లో నమోదు చేయకుండానే అమ్ముతున్నట్లు సమాచారం. బెల్లం మే డారం జాతరకు సమర్ప ణకు వెళ్తుందా లేదా వేరే మార్గం ద్వారా వ్యా పారంకు మల్లుతున్నదా అని పలువు రు చర్చించుకుంటున్నారు. ఎక్కువ గా కొనుగోలు అమ్మకాలు జరగడం వల్ల వ్యాపారులు తూకంలో మోసా లు చేస్తున్నా వ్యాపారుల పై లీగల్ మెట్రాలజి అధికారులు అడపాదడపా కేసులు పెటుతున్నప్పటికి పూర్తి స్థాయిలో తూకంలో మోసం చేస్తున్న వారిని నియంత్రించే విధంగా లీగల్ మెట్రాలజీ అధికారు లు ప్రత్యేకమై న చర్యలు తీసుకోవటం లేదని పలువురు అను మానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ బెల్లం తో గుడుంబా తయారు చేస్తున్న స్థావరాలు ఉన్నప్ప టికీ వీటికి బెల్లం ఇక్కడ నుండే సరఫరా జరుగు తుందని సంశయం కలగక మానదు. ఈ విషయం సంబం ధించిన అధికారులకు తెలిసి జరుగుతు న్నదా తెలియక జరుగుతున్నదా? అనే అనుమా నాలు రేకెత్తుతున్నాయి. ఈ బీట్ బజార్లో ప్రతి రోజు కోట్ల రూపాయల టర్నోవర్ అవుతున్నట్లు సమాచారం. ఇంత పెద్ద మొత్తంలో అమ్మకాలు కొనుగోలు జరుగుతున్న క్రమంలో దీనిపైన సంబంధించిన అధికారులు ప్రత్యేక దష్టి పెట్టడం లేదని, ఇప్పటికైనా సంబంధించిన అధికారులు ప్రత్యేక దష్టి కేంద్రీకరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని పలువురు గుస గుస లాడుకుంటున్నారు.

బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ చేయూత

పర్వతగిరి : మండలంలోని ఇస్లావత్ తండ కెనాల్ లో పడి చని పోయిన సమాని సంధ్య కుటుంబానికి మాజీ సర్పంచ్ రమేష్ మానవ త్వంతో ఆర్థిక సహాయం చేశారు. అలాగే 50 కేజీ ల బియ్యం అంద జేశారు. సొంత ఊరువెళ్ళడానికి రవాణా ఖర్చులు అందించారు.

ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు





నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ఛత్రపతి శివాజీ 394వ జయంతి వేడుకలను ఆరే సంక్షేమ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షులు దుర్నాల రాజు, గౌరవ అధ్యక్షులు పాపారావు శివాజీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి స్వీ ట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మోకిడే మహేందర్, మండల నాయకులు రవీందర్, రాజేందర్, రాజేశ్వరరావు, రాజు, శంకర్, సచిన్, శివ, నాగేష్, కొమురయ్య పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు మండలంలో ఆరె సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి ఎస్సై గోదారిరాజకుమార్ మాట్లాడుతూ వ్యక్తిత్వం, పరిపాలన విధానం, ధైర్యసాహసాలు, యుద్ధనీతి, స్త్రీల పట్ల, గురువులు, ప్రజల పట్ల ఆయనకున్న గౌరవం బాధ్యత నేటి తరం పాలకులకు అనుసరణీయం అన్నారు. జిల్లా అధ్యక్షులు హింగే శివా జీ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని,ఈ సమాజాన్ని పాలకులు ముందుకు నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రావు, హింగే భాస్కర్, హింగే రవీందర్, ఆరె సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కుడతాడి రాజు, సుక్కినే సంతాజి, కుడితాడి చిరంజీవి, ఇంద్రసేనారెడ్డి, గోడిశాల యాదగిరి గౌడ్, గోలి రాజేశ్వరరావు, డాక్టర్ రమేష్, గొర్రె మహేందర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, లోకిని సూరయ్య, ఎనకమూరి బిక్షపతి, శంకర్రావు, మాజీ సర్పంచ్ హింగే రాజేశ్వరరావు తదితరులు ఉన్నారు.

దామెర : సోమవారము దామెర మండలంలోని ఓగులాపూర్ గ్రామంలో ఆరే సం ఘం ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను శివాజీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రామేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మనపల్లి సోనాజీ రావు, కార్యదర్శి ప్రవీణ్ రావు, హరినాధరావు, నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

సుబేదారి: యూనివర్సిటీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల్లో ఛత్రపతి శివాజీ మహారాజ్ 394 జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బన్న ఐలయ్య, వైస్ ప్రిన్సిపాల్ హనుమంతు, బోల్లబత్తిని సాయిప్రకాష్, మణికంఠ, సాగర్, జితేందర్, రమేష్, శ్రావణ్, సాయినాథ్, సాయికిరణ్, నిఖిల్, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

నడికూడ : మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజు జయంతి వేడుకలు ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు కుడ్ల రవి, అధ్యక్షుడు లోకటి నగేష్, ఉపాధ్యక్షుడు లోకటీ శ్రీనివాస్ చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇండిగ రాజేశ్వరరావు, కుడ్ల శ్రీధర్, కుడ్ల సంజీ వరావు, కుడ్ల రాజు, తోరని బాబురావు, వాంకె లక్ష్మయ్య, కుడ్ల రాజయ్య, రైతు రక్షణ కమిటీ మండల అధ్యక్షుడు వాంకె రాజు, వనపర్తి శ్రీహరి, ఎండిగా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : ఛత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి వేడుకలను సోమవారం ఎల్బీనగర్, ఎన్టీఆర్ నగర్, తదితర ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్, 21వ డివిజన్ ఎల్బీనగర్‌లో యూత్ నాయకుడు పిట్ట సుదీర్, బాకం హరిశంకర్‌లు శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో పిట్ట నగేష్, ఈర్ల రాజేందర్, కొత్తపల్లి యాదగిరి, ఆర్మూర్ కుమార్, కొత్తకొండ రాజు, పిట్ట సరస్వతి, ఎల్లంశెట్టి వీరస్వామి, కూచన బిక్షపతి, అపురూ రజనీష్, వంగరి ప్రదీప్, గోవింద్ సింగ్, సత్యం, విజయ్, రవీందర్, సాంబమూర్తి, కష్ణ రతన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గీసుగొండ :చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని యువత సన్మార్గంలో నడుస్తూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు కొండేటి కోమురారెడ్డి అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా 17వ డివిజన్ గొర్రెకుంటలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాతిపల్లి మైత్రేయ, కాట్రావుల విక్రమ్, బూరం రాజకుమార్, గాడి పెళ్లి అరుణ్ ,రాతిపల్లి నిఖిల్, పిల్లల శివ, రాయరాకుల బంటు, కొత్తపెల్లి దత్తుసాయి, గాడిపెళ్లి ప్రశాంత్, పిండి మహేష్, రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : పెద్దాపురం గ్రామంలో చ త్రప తి శివాజీ మహారాజ్ జ యంతి సంద ర్భంగా బైక్‌ర్యాలీ నిర్వహించడం జరి గింది. అనంతరం కేక్‌కట్ చేసి పం డ్లు పంపిణీ చేయడం జరిగింది. కా ర్యక్రమంలో ఆత్మకూరు కాంగ్రెస్ పా ర్టీ మండల అధ్యక్షులు కమలాపు రం రమేష్ ఆరెకుల సంఘం మండల అధ్యక్షులు గువ్వాటి సాంబయ్య మండల ప్రధా న కార్యదర్శి హరీష్ రావు, మోడీ హరినాథ్ శివాజీ, రాజేశ్వరరావు మురళి, మల్లాది విలన్ తదితరులు పాల్గొన్నారు.





